DD9 వార్త
తెలుగు దినపత్రిక
శనివారం, అక్టోబర్ 18 2025


## జూబ్లీహిల్స్ లో ముమ్మా మార్క్

- కాంగ్రెస్ విజయం కోసం విజయ్ బాబు ప్రచారం
- బోరుబండ ఎలక్షన్ ఇన్చార్జిగా బాధ్యతలు
- నవీన్ యాదవ్ గెలుపుకై కృషి

11 లో





## భద్రాచలంలో కార్తీక శోభ

- ప్రత్యేక పూజలు, సత్యనారాయణ వ్రతాలు
- క్షీరాబ్ది ద్వాదశికి రామయ్య 'జగన్మోహిని' అలంకారం

8 లో



# జూబ్లీహిల్స్ లో న(వీ)విన్

## గెలుపే లక్ష్యంగా క్యాంపేనియన్

హైదరాబాదులో రెండు ప్రధానమైన రాజకీయ పక్షాలు ప్రజా మద్దతు పరీక్షను ఎదుర్కోబోతున్నాయి. అనుకోని పరిస్థితుల్లో వచ్చిన ఒక ఉప ఎన్నిక రాష్ట్ర రాజకీయాలను హీటెక్కిస్తోంది. అటు అధికార పార్టీతో పాటు ఇటు ప్రధాన ప్రతిపక్షమైన బి ఆర్ఎస్ కు సైతం ఈ ఉపఎన్నిక కత్తి మీద సాములా మారింది. ఇరు పార్టీలకు ఇదొక ప్రతిష్టాత్మకమైన ఎన్నిక. ఈ ఎన్నికలో టిఆర్ఎస్ పార్టీకి గెలుపు అనివార్యం. అధికార పార్టీకి ప్రజా మద్దతు పరీక్ష. దీంతో ఇరు పార్టీలు గెలుపే లక్ష్యంగా రాజకీయంగా వ్యూహాత్మకమైన అడగులు వేస్తున్నాయి. విమర్శలు ప్రతి విమర్శలతో జూబ్లీహిల్స్ వేడెక్కుతోంది. డిడి 9 వార్త హైదరాబాద్

- ప్రచారంలో బీసీ నినాదం
- ఎంఐఎం అదనపు బలం
- బిగ్ ఫైట్ కి రంగం సిద్ధం
- ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కాంగ్రెస్
- ప్రజా మద్దతు పరీక్షగా భావన
- నవీన్ యాదవ్ ఇమేజ్ కి పరీక్ష
- జూబ్లీ పోరులో పై"చేయి" సాధించే దిశగా అడుగులు
- హస్తానికి సానుకూలంగా పలు అంశాలు
- కాంగ్రెస్ బిఆర్ఎస్ ల మధ్య హోరాహోరి సమరం
- సానుభూతిని నమ్ముకున్న టిఆర్ఎస్
- బీసీ నినాదం విషయంలో కారుకు మైనస్

2 లో



## నకిలీ వేబిల్స్ సూత్రధారుల వేట..

- ఈ వ్యవహారం ఎప్పటినుండి జరుగుతోంది..!
- పరారైన వారు దొరుకుతే బండారం బయటపడుతుంది..
- దొరికినవి చిన్న చేపలే.. దొరకాల్సిన తిమింగలాలు ఉన్నాయి..
- నకిలీ వెబిల్స్, ధ్వంసమైన రహదారులపై ఆరా తీసిన టీజీఎండిసి ఎండి భవేష్ మిశ్రా

11 లో



## కోటగుళ్ళకు పూర్వ వైభవం తెస్తాం

- అభివృద్ధి కోసంరూ 55 కోట్లతో కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు
- ఆలయాన్ని అన్ని హంగులతో తీర్చిదిద్దుతాం
- జిల్లాకే తలమానికంగా కోటగుళ్ల ను నిలుపుతాం
- భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

9 లో



## పాపికొండల అందాలను తిలకించేందుకు మళ్లీ అవకాశం!

- పాపి కొండల లాంచీ ప్రయాణం పునఃప్రారంభం.
- ప్రకృతి రమణీయత మధ్య గోదావరి విహారం మళ్ళీ షురూ.

10 లో



# జూబ్లీహిల్స్ లో న(వీ)విన్

## గెలుపే లక్ష్యంగా క్యాంపేనియన్






డిడి 9 వార్త హైదరాబాద్

హైదరాబాద్ మహానగరంలోని జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ అకాల మరణం నేపథ్యంలో జరగబోతున్న ఉప ఎన్నిక మహా సంగ్రామాన్ని తలపిస్తోంది. అధికార కాంగ్రెస్ ప్రధాన ప్రతిపక్షమైన టిఆర్ఎస్ ల మధ్య మాటల తూటాలు పేలుతున్నాయి. వాడి వేడి వ్యాఖ్యలతో ఉప పోరు రసవత్తరంగా మారుతుంది. ఇక్కడ రెండు ప్రధాన పార్టీలు గెలుపును ప్రతిష్టాత్మకంగా తీసుకోవడంతో ఎన్నిక సైతం ప్రాధాన్యత సంతరించుకుంది.

### అధికార పార్టీకి ప్రజా మద్దతు పరీక్ష

అత్యంత ప్రతిష్టాత్మకంగా జరగబోతున్న జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఒకరకంగా కాంగ్రెస్ పార్టీకి అగ్ని పరీక్ష లాంటిది. సాధారణంగా ఉపఎన్నిక వచ్చిందంటే అధికార పార్టీ కి అవకాశం ఉంటుంది. అయితే ఇక్కడ టిఆర్ఎస్ ఎమ్మెల్యే అకాల మరణం కారణంగా అని వారి పరిస్థితిలో వచ్చిన ఈ ఎన్నికలో సానుభూతినే నమ్ముకొని కారు పార్టీ బరిలోకి దిగింది. అయితే ఈ ఎన్నికలు మాత్రం అధికార పార్టీ సైతం సీరియస్ గానే తీసుకుంది. ఒక రకంగా చెప్పాలంటే జూబ్లీ ఉప ఎన్నిక అధికార పార్టీకి సంబంధించి ప్రజా మద్దతు పరీక్ష లాంటిదే . రెండేళ్ల తమ పాలన పట్ల ప్రజలు ఎలా ఉన్నారనే విషయాన్ని ఈ ఉప పోరు స్పష్టం చేస్తుంది అనే భావన కాంగ్రెస్ పార్టీలో నెలకొన్న నేపథ్యంలో ఒక బలమైన అభ్యర్థిని నిలబెట్టే దిశగా కసరత్తు చేసి చివరకు నవీన్ యాదవును జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బరిలోకి దించారు. నవీన్ పోటీకి దిగిన నేపథ్యంలో అప్పటివరకు గెలుపు ఏకపక్షమే అన్నధీమాతో ఉన్న టిఆర్ఎస్ సైతం అప్రమత్తం కావాల్సి వచ్చింది. నవీన్ యాదవ్ ఒక ఉన్న ఇమేజ్ తో పాటు యూత్ లో ఆయనకున్న ఫాలోయింగ్ నేపథ్యంలో ఈ పోరు రసవత్తరంగా సాగే దిశగా సాగుతోంది.

స్థానిక అభ్యర్థిగా ప్రజలకు అందుబాటులో ఉంటూ పిలిచిన వెంటనే తక్షణమే వాలుతాడని పేరు తెచ్చుకున్న నవీన్ యాదవ్ జూబ్లీ ఎన్నికల్లో గెలిచేందుకు వ్యూహాత్మకంగానే అడుగులు వేస్తున్నారు. అశేష జన వాహిని నడుమ జరిగిన నవీన్ నామినేషన్ ప్రక్రియ కాంగ్రెస్ కార్యకర్తల్లో నూతన ఉత్సాహాన్ని నింపింది. గెలుపు పట్ల వారు నమ్మకాన్ని కలిగించింది.

### బీసీ నినాదం.. ఎంఐఎం బలం

జూబ్లీ హిల్స్ ఉపపోరు లో అధికార పార్టీ గెలుపు ధీమాను ప్రదర్శిస్తుంది. ఖ చ్చితంగా ఎన్నికల్లో తాము గెలవబోతున్నామని ధీమాతో కాంగ్రెస్ పార్టీ ఉంది. 42 శాతం బీసీ రిజర్వేషన్ సంబంధించి రేవంత్ ప్రభుత్వం తీసుకున్న సంచలనాత్మక నిర్ణయం ఆ




పార్టీకి కొంత మేరకు ఉపయోగపడే అవకాశాలు ఉన్నాయన్నది రాజకీయ విశ్లేషకులు అభిప్రాయం. ఒక సాహసోపేతమైన నిర్ణయానికి శ్రీకారం చుట్టిన రేవంత్ రెడ్డిని ఖచ్చితంగా జూబ్లీహిల్స్ ప్రజలు ఆశీర్వదిస్తారని భావన అధికార పార్టీలో నెలకొంది. మరోవైపు సుమారు 30 శాతం వరకు ఓటింగ్ ఉన్న మజ్లిస్ పార్టీ మద్దతు సైతం కాంగ్రెస్కు ప్రత్యేకించి నవీన్ యాదవ్ కు ఉండడంతో ఇక్కడ కాంగ్రెస్ గెలుపు అనివార్యం అనేది ఆ పార్టీ కుండ బద్దలు కొట్టినట్టుగా చెబుతోంది. మైనారిటీలు సైతం కాంగ్రెస్కు జై కొడితే ఇక్కడ నవీన్ యాదవ్ వైపు ఉపపోరు ఫలితం ఉండబోతుందని రాజకీయ విశ్లేషకులు అంచనా. మరోవైపు జూబ్లీహిల్స్ లో ఉన్న తెలుగు దేశం అభిమానులు కార్యకర్తలు ఓటింగ్లో కొంత శాతం కాంగ్రెస్ వైపు ఉండే అవకాశాలు ఉన్నాయనే ప్రచారం జరుగుతుంది. ప్రస్తుత ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జగన్ హయాంలో జైలుకు వెళ్లి సందర్భంలో టిఆర్ఎస్ పార్టీ టీడీపీ పట్ల వ్యవహరించిన తీరు ఆ పార్టీ కార్యకర్తలు మర్చిపోలేదు. టిడిపికి మద్దతుగా ఐటీ ఉద్యోగులు ఆందోళన చేపట్ట నేపథ్యంలో కేటీఆర్ చేసిన వ్యాఖ్యలు అప్పట్లో టిడిపి శ్రేణుల్లో ఆగ్రహాన్ని తెప్పించాయి. మొదటినుంచి బి ఆర్ ఎస్ పార్టీ చంద్రబాబు నాయుడు పైన పూర్తిస్థాయి వ్యతిరేకతతో ఉంటూ వస్తుంది. ఈ నేపథ్యంలో జూబ్లీహిల్స్ లో ఉన్న టిడిపి శ్రేణులు ఎటువైపు మొగ్గు చూపుతారు అనేది చర్చనీయాంశంగా మారింది. ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి గతంలో టిడిపి లో కీలక నేత కావడంతో ఆయన పై ఉన్న అభిమానంతో కొంతమేరకు టిడిపి ఓటింగ్ కాంగ్రెస్కు పడే అవకాశం ఉండొచ్చని విశ్లేషణలు జరుగుతున్నాయి. మరోవైపు బి ఆర్ ఎస్ పార్టీ సైతం గెలుపు కోసం తీవ్రంగానే కృషి చేస్తుంది. అయితే ఆ పార్టీ కేవలం సానుభూతి అనే అంశాన్ని పరిగణలోకి తీసుకొని గెలుపు పై ఆశలు పెంచుకుంది.. అయితే గతంలో కేటీఆర్ సానుభూతి రాజకీయాలకు సంబంధించి చేసిన కొన్ని వ్యాఖ్యలను కాంగ్రెస్ శ్రేణులు సోషల్ మీడియాలో ప్రచారం చేసి ఇరుకున పడేస్తున్నారు . బిసి నినాదం విషయంలో గులాబీ శ్రేణులు క్రియాశీలకంగా వ్యవహరించలేక పోయారని ఆరోపణలు ఉన్నాయి ఈ అంశం కూడా తమకు అవకాశం గా మారుతుందని ఆశాభావాన్ని కాంగ్రెస్ పార్టీ వ్యక్తపరుస్తుంది. జూబ్లీ ఉప ఎన్నికల్లో గెలుపు కోసం బి ఆర్ఎస్ హైడ్రా అంశాన్ని ప్రచారంలోకి తెచ్చింది. అయితే హైడ్రా చర్యలపై హైదరాబాద్ వ్యాప్తంగా మిశ్రమ స్పందన ఉండడంతో ఈ ప్రచారానికి పెద్దగా ప్రాధాన్యత ఉండకపోవచ్చునని చర్చలు సైతం జరుగుతున్నాయి. ఇలా అనేక రకాల అంశాలు జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు పట్టం కట్టేందుకు అవకాశాలుగా ఉన్నాయని అధికార పార్టీ గెలుపు ధీమాన్ని ప్రదర్శిస్తుంది

**ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా ఈ ఎన్నిక పైనే చర్చలు సాగుతున్నాయి పైకి గెలుపుపై ఎవరి ధీమా వారు వ్యక్తం చేస్తున్నప్పటికీ లోపల మాత్రం ఉత్కంఠ భరితమైన పరిస్థితులే నెలకొన్నాయి. పేరుకు ఉపఎన్నికే అయినప్పటికీ రాజకీయాన్ని ఉరుకులు పెట్టిస్తున్న జూబ్లీ ఎన్నిక లో ఎవరు హిట్ కొట్టబోతున్నారనే విషయంపైనే ప్రధానంగా చర్చలు సాగుతున్నాయి. అయితే ఈ ఎన్నికను అధికార కాంగ్రెస్ పార్టీ అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంది అధికారంలోకి వచ్చి రెండేళ్లు కావస్తున్న పరిస్థితుల్లో తమ పాలన పట్ల ప్రజల్లో నెలకొని ఉన్న అభిప్రాయాన్ని తెలుసుకునేందుకు ఈ ఎన్నికనే వేదికగా కాంగ్రెస్ పార్టీ భావిస్తున్న నేపథ్యంలో పోరు హోరాహోరీ గానే సాగబోతోందనేది అర్థమవుతుంది**








# పోలీసులకు వారి కుటుంబ సభ్యులకు ఉచిత కంటి పరీక్షలు

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, అక్టోబర్ 17, డి డి 9 వార్త**




జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు ఏఆర్ డిఎస్పీ సత్యనారాయణ ఆధ్వర్యంలో జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు పోలీస్ అధికారులు, సిబ్బంది వారి కుటుంబాలకు ఉచితంగా కంటి పరీక్షల మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. శరత్ మాక్సివిజన్ కంటి ఆసుపత్రి వారి సహకారంతో పోలీస్ అధికారులు సిబ్బందికి ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఎస్పీ రోహిత్ రాజు ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి మనిషికి శరీరంలోని అన్ని అవయవాలలో కళ్ళు చాలా ప్రధానమైనవి అని అన్నారు. ప్రస్తుతం మొబైల్ ఫోన్ వినియోగం ఎక్కువ కావడం ద్వారా మన కంటి చూపులో సమస్యలు త్వరగా వచ్చే అవకాశం ఉన్నందున ప్రతి ఒక్కరూ కంటి చూపు విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వీలైనంత తక్కువగా మొబైల్ ఫోన్ వాడుతూ, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వైద్యులు సూచించినట్లుగా పరీక్షలు చేయించుకుని కంటి చూపు లోపాలు లేకుండా చికిత్సలు చేయించుకోవాలని తెలిపారు. ఎలాంటి సమస్యలు తలెత్తకుండా కంటిచూపును ఎప్పటికప్పుడు సరిగ్గా కాపాడుకో గలిగితేనే మన దైనందిన కార్యక్రమాలను సరిగ్గా చేసుకోగలమని తెలిపారు. పోలీసు అధికారులు, సిబ్బంది, కుటుంబ సభ్యులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలు చేయించుకోవాల్సిందిగా కోరారు. అనంతరం ఈ కార్యక్రమంలో సుమారుగా 150 మందికి పైగా కంటి పరీక్షలు (స్క్రీనింగ్, డిస్టెన్స్ విజిబిలిటీ టెస్ట్) చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ డిఎస్పీ సత్యనారాయణ గారితో పాటు ఆర్ఐలు సుధాకర్, నరసింహారావు, కృష్ణారావు, లాల్ బాబు, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బిసి బంద్ కు జాతీయ మాల మహానాడు సంపూర్ణ మద్దతు

**మంగపేట, అక్టోబర్ 17(డిడి-9వార్త)**



జాతీయ మాల మహానాడు రాష్ట్ర పోలిట్ బ్యూరో సభ్యుడు చిట్టి మల్ల సమ్మయ్య జాతీయ మాల మహానాడు రాష్ట్ర పోలిట్ బ్యూరో సభ్యుడు చిట్టి మల్ల సమ్మయ్య మాట్లాడుతూ అశాస్త్రీయ విధానాలతో రాజ్యాంగ విరుద్ధంగా ఆర్డినెన్స్ ,జీవోలు, బిల్లులు తీసుకురావడం అవి కోర్టులలో నిలబడకపోవడంతో కాంగ్రెస్ పార్టీ ప్రత్యక్షంగా బీసీలకు అన్యాయం చేస్తుంది. కేంద్రంలో ,రాష్ట్రంలో అధికారంలో ఉన్న రెండు జాతీయ పార్టీలు బిజెపి, కాంగ్రెస్ బీసీలను తమ రాజకీయ అవసరాల కోసం,అధికారం కోసం ఉపయోగించుకుంటున్నవి బీసీలకు రాజ్యాంగ బద్ధంగా రాజకీయ, విద్య ఉద్యోగాలలో 42% రిజర్వేషన్ కల్పించే విధంగా పార్లమెంటులో చట్టాలు చేసి తౌమ్మిదొవ షెడ్యూల్ ప్రకారం బీసీల రిజర్వేషన్ అమలుకు చట్టబద్ధత కల్పించాలి ఐదు శాతం జనాభా ఉన్న ఓసీలు 17 శాతం ఉన్న ఎస్సీలు తొమ్మిది శాతం ఉన్న ఎస్టీలకు రిజర్వేషన్లు ఉన్న 52 శాతం ఉన్న బీసీలకు 42 శాతం కోట ఉండడం ఏమాత్రం తప్పు కాదని అన్నారు ప్రభుత్వాల లో బీసీలను మోసం చేసి మొసలి కన్నీరు కారుస్తున్నారని ఈ సందర్భంగా అన్నారు ఈ పరిస్థితిని మార్చేందుకు జరగబోయే బీసీ బంద్ లో మాల మహానాడు కార్యకర్తలు జిల్లా నాయకులు మాల సోదరులందరూ విస్తృతంగా పాల్గొని విజయవంతం చేయాలని జాతీయ మాల మహానాడు రాష్ట్ర పోలిట్ బ్యూరో సభ్యుడు చిట్టిమల్ల సమ్మయ్య పిలుపునిచ్చారు.



# బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలి

- **సిపిఎం ఆధ్వర్యంలో ప్లే కార్డులతో నిరసన**

**మణుగూరు, అక్టోబర్ 17, డిడి 9 వార్త :**

బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని సిపిఎం సంపూర్ణంగా మద్దతిస్తుందని మండల కార్యదర్శి సత్రపల్లి సాంబశివరావు అన్నారు. శుక్రవారం సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహం ముందు ప్లే కార్డులతో నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బిజెపి ఓట్ల రాజకీయం చేస్తుందన్నారు బిజెపి బిల్లుకు అడ్డుపడుతుంది అన్నారు. నేడు నిర్వహించే రాష్ట్ర బందుకు బిజెపి ప్రత్యక్షంగా పాల్గొంటుందన్నారు. దీనికి వ్యతిరేకంగా సిపిఎం రాష్ట్ర వ్యాప్తంగా మండల స్థాయిలో నిరసనలు తెలియజేస్తున్నామని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బీసీ వర్గాలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు పై కేంద్రం రాజకీయ ఆటలాడుతుందని అన్నారు. సామాజిక న్యాయం కోసం, పేద వెనుకబడిన వర్గాల అభివృద్ధి కోసం అవసరమైన రిజర్వేషన్లను అడ్డుకోవడం బిజెపి ప్రభుత్వ దుర్మార్గమైన చర్య అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు రుద్ర నాగరాజు, సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు దామల్ల వెంకన్నా పాల్గొన్నారు.

# మంగపేట ఎమ్మార్వో కార్యాలయం ముట్టడి

**మంగపేట, అక్టోబర్ 17(డిడి9వార్త)**




సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బీఅర్ గవాయి మీద దాడిని ఖండిస్తూ నిరసన కార్యక్రమం దాడికి పాల్పడ్డ రాకేష్ కిషోర్ పై కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలి మంగపేట మండలం ఎమ్మార్వో కార్యాలయం ముందు సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బిఆర్ గవాయి పై జరిగిన దాడిని ఖండిస్తూ మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎంఆర్పిఎస్ ఎంఎస్పి మరియు అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది ఈ కార్యక్రమం ఎమ్మార్పీఎస్ మంగపేట మండల ఇంచార్జ్ ఏంపెల్లి శంకర్ మాదిగ అధ్యక్షతన నిర్వహించగా ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు ములుగు జిల్లా చాతాళ్ళ రమేష్ మాదిగ హాజరై మాట్లాడుతూ అక్టోబర్ 7న భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గబాయి బెంచ్ మీద లాయర్ల వాదనలు వింటున్న సమయంలో రాకేష్ కిషోర్ అనే వ్యక్తి షూస్ విసిరి దాడికి పాల్పడ్డాడు చీఫ్ జస్టిస్ మీద జరిగిన దాడి అనాగరికమైంది ఈ దాడి ప్రజాస్వామిక స్ఫూర్తి రాజ్యాంగ మీద జరిగిన దాడిగానే ఉన్నది ఈదాడి సమస్తభారతీయులను దిగ్భ్రాంతికి గురిచేసింది దళిత పీడిత వర్గాల ప్రజలను తీవ్ర మనోవేదనకు గురిచేసింది అందువల్ల దేశ ప్రజలందరూ ఈ దాడిని ఖండించారు దళితుడైన బిఆర్ గవాయి సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ కావడం కొన్ని ఆధిపత్య శక్తులు జీర్ణించుకోలేకపోతున్నాయి అందుకే అహంపూరితంగా ఈ దాడికి తెగబడ్డారు దాడికి పాల్పడ్డ వ్యక్తి మీద తక్షణమే కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని దాడి వెనుక ఉన్న శక్తులను గుర్తించి వారికి శిక్షలు పడేలా ఈ ఘటన మీద సమగ్రమైన దర్యాప్తు జరిపించాలని అందుకోసం సుప్రీంకోర్టులో అనుభవం కలిగిన ప్రజాస్వామిక దృక్పథం కలిగిన రిటైర్డ్ జడ్జిలను దర్యాప్తు కోసం నియమించాలని ఇలాంటి ఘటనలు ఉన్నత న్యాయవ్యవస్థలో పునరావృతం కాకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేయడం జరిగింది అనంతరం మంగపేట ఎమ్మార్వో కి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో... ఎమ్మెస్ పి సీనియర్ నాయకులు 1 ఎల్ పి పెద్ద శ్రీను మాదిగ విహెచ్పిఎస్ నాయకులు వెంకన్న రఘు శీను రాజు మహేందర్ కార్తీక్ సంపత్ సుధాకర్ సమ్మక్క లత తదితరులు పాల్గొన్నారు.

# విద్యాసంస్థలకు ఎన్ఓసీ, శానిటేషన్ సర్టిఫికేట్ తప్పనిసరి

- **కమిషనర్ అరుణశ్రీ**

**పెద్దపల్లి/గోదావరిఖని, అక్టోబర్ 16 (డీడీ9 వార్త):**



రామగుండం నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని పాఠశాలలు, కళాశాలలు, విద్యా సంస్థలు నిరభ్యంతర ధృవీకరణ పత్రం (ఎన్ఓసి) మరియు పారిశుద్ధ్య ధృవీకరణ పత్రం (శానిటేషన్ సర్టిఫికెట్) తప్పనిసరిగా పొందాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), నగర పాలక సంస్థ కమిషనర్ జె. అరుణశ్రీ ఆదేశించారు. ఈ విద్యా సంవత్సరానికి సంబంధించి ఇంకా ధృవీకరణ పత్రాలు పొందని విద్యాసంస్థల నిర్వాహకులు నగర పాలక సంస్థ కార్యాలయంలో నిర్ణీత దరఖాస్తు ఫారాన్ని పూరించి, అవసరమైన పత్రాలతో పాటు ఒక్కో సర్టిఫికెట్‌కు రూ.10,000 చెల్లించి సమర్పించాలి అని కమిషనర్ తెలిపారు. ఆ తర్వాత సంబంధిత అధికారుల ద్వారా క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి సర్టిఫికేట్ జారీ చేస్తాం అని వివరించారు. అయితే తనిఖీల సమయంలో చెల్లుబాటులో ఉన్న ఎన్ఓసీ లేదా శానిటేషన్ సర్టిఫికేట్ లేకుంటే, జరిమానా విధించడంతో పాటు చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు. విద్యాసంస్థల నిర్వాహకులు సకాలంలో ధృవీకరణ పత్రాలు పొంది సహకరించాలని కోరారు. ఇక మరోవైపు, పలు కళాశాల నిర్వాహకులు స్పందిస్తూ, "ప్రస్తుతం కళాశాలలను నడపడం సైతం భారమవుతున్న సమయంలో ఒక్కో సర్టిఫికెట్‌కి రూ.10,000 చొప్పున మొత్తం రూ.20,000 రుసుము విధించడం తగదు" అని విమర్శించారు. ప్రభుత్వమే విద్యా సంస్థలకు ప్రోత్సాహం ఇవ్వాల్సిన వేళలో ఇలాంటి భారీ రుసుములు విధించడం సరికాదని వారు ఆవేదన వ్యక్తం చేశారు.




# బీసీ జేఏసీ బంద్‌కు బీజేపీ పూర్తి మద్దతు

- **రామగుండం ప్రాంత ప్రజలు బంద్ విజయవంతం చేయాలని విజ్ఞప్తి**

**పెద్దపల్లి/గోదావరిఖని, అక్టోబర్ 16 (డీడీ9 వార్త):**

బీసీలకు న్యాయం చేయాలనే డిమాండ్‌తో అక్టోబర్ 18న బీసీ జేఏసీ రాష్ట్రవ్యాప్తంగా బంద్‌కు పిలుపునిచ్చింది. ఈ బంద్‌కు తెలంగాణ రాష్ట్ర బీజేపీ పార్టీ పూర్తి మద్దతు ప్రకటించింది. రామగుండం ప్రాంతంలో బంద్ విజయవంతం కావడానికి ప్రజలందరూ సహకరించాలని రామగుండం బీజేపీ ఇన్‌ఛార్జి కందుల సంధ్యారాణి విజ్ఞప్తి చేశారు. ఆమె మాట్లాడుతూ, "బీసీల హక్కుల కోసం జరుగుతున్న ఈ ప్రజా ఉద్యమానికి ప్రతి ఒక్కరూ మద్దతు ఇవ్వాలి. బీసీల సంక్షేమం కోసం బీజేపీ ఎప్పుడూ కృషి చేస్తూనే ఉంది. దేశంలో బీసీ ప్రధాన మంత్రి, బీసీ ఉపరాష్ట్రపతి, 27 మంది బీసీ మంత్రులు ఉన్న పార్టీగా బీజేపీ ప్రత్యేక గుర్తింపు పొందింది" అని తెలిపారు. అలాగే బీసీ కమిషన్‌కు రాజ్యాంగబద్ధ హోదా కల్పించిన పార్టీ కూడా బీజేపీనే అని గుర్తుచేశారు. బీసీలకు కులగణన ద్వారా న్యాయం జరిగే వరకు బీజేపీ పార్టీ తన పోరాటాన్ని కొనసాగిస్తుందని స్పష్టం చేశారు.







# మేడారం ప్రాంగణ అభివృద్ధి పనులలో వేగం పెంచాలి

- **జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**

**ఎస్ ఎస్ తాడ్వాయి, 17(డిడి9వార్త)**

మేడారం ప్రాంగణ అభివృద్ధి పనులలో వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఎస్ ఎస్ తాడ్వాయి మండలం మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ దేవాలయం అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మేడారం దేవాలయం ప్రాంగణ అభివృద్ధి పనుల మ్యాప్ ప్రకారం తగు ఏర్పాట్లు చేయాలని అధికారులకు పలు సూచనలను చేశారు. ప్రతి రోజు వచ్చే భక్తులకు ఆటంకం కలుగకుండా పనుల్లో వేగం పెంచాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటేష్, ఆర్ అండ్ బి ఇంజనీరింగ్ అధికారులు, ఆర్కిటెక్ట్, కాంట్రాక్టర్, ఎండోమెంట్ అధికారులు, పూజారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.




# ముగ్గురు కాపర్ వైర్ దొంగలు పట్టివేత

- **ముగ్గురుని కోర్టులో ప్రవేశపెట్టినట్టు**
- **కాటారం డీఎస్పి సూర్యనారాయణ**

**కాటారం అక్టోబర్ (డి డి 9 వార్త)**

మేడిగడ్డ బ్యారేజ్ వద్ద కాపర్ వైరు దొంగతనం చేసే దొంగలను పట్టుకున్నట్లు కాటారం డిఎస్పి సూర్యనారాయణ తెలిపారు . మహాదేవపూర్ పోలీస్ విలేకరులతో మాట్లాడుతూ వివరాలు వెల్లడించారు ...మేడిగడ్డ బ్యారేజ్ వద్ద గల కరెంట్ స్థంబాలకు ఉన్న కాపర్ కేబుల్ వైర్ దొంగతనం కేసులోని నేరస్థులను పట్టుకున్నాము. నేరస్తులు ముగ్గురు అంబట్‌పల్లి కి చెందిన వడ్ల వినోద్ కుమార్, నల్ల సతీష్, గుజ్జుల మహేష్ అరస్ట్ చేసి జెయిల్‌కు పంపినట్టు తెలిపారు.వీరు

జనవరి నెలలో మేడిగడ బ్యారేజ్ కుడి పక్కన గల కరెంట్ స్థంబాలకు ఉన్న కాపర్ వైర్ ను ఎవరో గుర్తు తెలియని దొంగలు మొత్తం 300 మీటర్ల కాపర్ వైర్ దొంగిలించుకు పోయారు అని మేడిగడ్డ బ్యారేజ్ జూనియర్ ఇంజనీర్ పిర్యాదు చేసారు. మహాదేవపూర్ ఎస్ ఐ పవన్ కుమార్ కేసు నమోదు చేసి,సిఐ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో దర్యాప్తు ప్రారంభించేసి,శుక్రవారం ఉదయం మెడిగడ్డ బ్యారేజ్ ప్రాంతంలో ఎస్ ఐ తన సిబ్బంది తో కలిసి వాహనాలు తనికీ చేస్తుండగా, ముగ్గురు వ్యక్తులు అనుమానస్పదంగా తిరుగుతూ పోలీస్ వారిని చూసి పారిపోతుండగా పట్టుకుని విచారించాగా ముగ్గురం స్నేహితులం,అందరు కూలి పనులు చేసుకుంట బ్రతుకుతం, ముగ్గురం త్రాగుడు, జల్సాలకు అలవాటు పడి, కూలి పనులకు వెల్లగా వచ్చిన డబ్బులు మా అవసరాలకు సరిపోక పోవడం తో జనవరి నెలలో ముగ్గురం కలిసి దొంగతనాలు చేసి ఆ డబ్బుతో జల్సాలు చేసుకుందాం అని, మేడిగడ్డ బ్యారేజ్ దగ్గర స్తంబాలకు కాపర్ కేబుల్ వైరు తీగలు ఉన్నాయి అని గుర్తించి వాటికి మార్కెట్ లో చాలా రేటు ఉంటది. వైర్లను దొంగిలించి అమ్ముకొని వచ్చిన డబ్బుతో జల్సాలు చేద్దాం అనుకోని జనవరిలోనే రాత్రి సమయంలో మేడిగడ్డ బ్యారేజ్ కి కుడి వైపున గల స్తంబాలకు ఉన్న సుమారు 180 మీటర్ల కాపర్ కేబుల్ వైరును, ఆగష్టు నెలలో 120 మీటర్ల కాపర్ కేబుల్ వైర్ ను ముగ్గురు కలిసి దొంగిలించి, దానిని గుర్తు తెలియని వ్యక్తికి అమ్ముకొని వచ్చిన డబ్బులు అందరు పంచుకున్నారని మరలా శుక్రవారం తెల్లవారు జామున కాపర్ వైర్ దొంగతనం గురించి వెళ్తుండగా పట్టుకున్నట్టు తెలిపారు.పట్టుకొని కోర్ట్ లో ప్రవేశ పెట్టినట్టు తెలిపారు.నేరస్థుల వద్ద నుండి దొంగతనానికి ఉపయోగించే ఒక హ్యాక్సా బ్లేడ్, కటింగ్ ప్లేయర్, కాపర్ వైర్ 120 కేజీలు, రూ 1,30,000 రూపాయలు స్వాధీనం చేసుకోవటం పరుచుకున్నట్టు తెలిపారు.కేసును అతి తక్కువ కాలంలో చేదించిన మహాదేవపూర్ పోలీసులను అభినందించినారు.

# సుప్రీం కోర్ట్ ప్రధాన న్యాయమూర్తి పై దాడిని ఖండిస్తున్నాం

- **ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్ మాదిగ**
- **నల్ల జెండాలతో మహదేవ్ తాసిల్దార్ కార్యాలయం ముందు నిరసన**

**కాటారం అక్టోబర్ (డి డి 9 వార్త)**

సుప్రీంకోర్టుపై ప్రధాన న్యాయమూర్తి సిజెఐ గవాయి పై దాడి చేసిన వ్యక్తులను అరెస్టు చేసి చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని మహదేవపూర్ మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం ముందు ఎమ్మార్పీఎస్ శ్రేణులు నల్ల జెండాలతో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్ మాదిగ మాట్లాడుతూ ఎవరైతే దాడికి పాల్పడ్డారో వారిని దాడి వెనుక ఉండి ప్రోత్సహించిన వారిని తక్షణమే అరెస్టు చేసి చట్టబద్ధంగా శిక్షించాలని అదే కాకుండా ప్రధానంగా దళితులపై దాడులను ఖండిస్తున్నామని ఇలాంటి దాడులు సమాజంలో తప్పుడు సంకేతాలకు దారితీస్తాయని ఇప్పటికైనా అధికారులు దళితులపై దాడులు జరగకుండా చూసుకోవాల్సిన బాధ్యత ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో వి ఎస్ పి ఎస్ మండల అధ్యక్షులు వీరగంటి సమ్మయ్య ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు కోయ్యల భాస్కర్ . టౌన్ ప్రెసిడెంట్ చింతకుంట్ల సదానందం .టౌన్ ఉపాధ్యక్షులు కొలుగురి శ్రీకాంత్ .టౌన్ ప్రధాన కార్యదర్శి లింగాల సుశాంత్. బ్రాహ్మణపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు కాల్వ రాజ సమ్మయ్య .పలుగుల గ్రామ శాఖ అధ్యక్షులు లేతకరి శంకర్ .ఉపాధ్యక్షులు మంద సురేష్ .ఎమ్మార్పీఎస్ నాయకులు చింతకుంట రాము .బెల్లంపల్లి జాషువా. సీనియర్ నాయకులు వేమునూరు జక్కయ్య పాల్గొన్నారు.





# సింగరేణిలో లాభాల బోనస్ అంటే... త్యాగాల బోనస్!!

- రక్తతర్పణంతో సాధించిన దీపావళి బహుమతి





**పెద్దపల్లి/గోదావరిఖని, అక్టోబర్ 16 (డీడీ9 వార్త):**

సింగరేణి బొగ్గుగని కార్మికులు ప్రతి సంవత్సరం పొందే దీపావళి లాభాల బోనస్, సాధారణ చెల్లింపు కాదు... అది 1964లో కార్మికుల రక్తం, త్యాగం, పోరాటం తో సాధించిన హక్కు గుర్తు. ఉమ్మడి ఖమ్మం జిల్లా తొలి పార్లమెంట్ సభ్యుడు, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) అధ్యక్షుడు కామ్రేడ్ టి.బి. విఠల్ రావు, ప్రధాన కార్యదర్శి మనుబోతుల కొమరయ్య ఆధ్వర్యంలో జరిగిన 40 రోజుల నిరవధిక సమ్మె తర్వాతే ఈ బోనస్ చట్టబద్ధత పొందింది. అప్పుడు విఠల్ రావు ఢిల్లీలో పార్లమెంటులో పోరాటం నడిపుతుండగా, కొమరయ్య సింగరేణిలో కార్మికులను ఏకం చేశారు. ఆ సమ్మెతో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అంతా చీకటిలో మునిగింది — విద్యుత్ ఉత్పత్తి నిలిచింది, మార్కెట్లు మూతపడ్డాయి. ప్రభుత్వాలు కూడా వెనక్కి తగ్గి, పార్లమెంటులో లాభాల బోనస్ చట్టం ఆమోదించాల్సి వచ్చింది. పోరాట దశలో చింతల ఎల్లయ్య, ఇమామ్, న్యాయవాది ఆళ్ల గురు ప్రసాదరావు లీగల్ ఫ్రంట్‌లో నడిపారు. ఆసక్తికరంగా, చట్టం ఆమోదమైన రోజే విఠల్ రావు, గురు ప్రసాద రావు, చింతల ఎల్లయ్యలకు ఆడపిల్లలు పుట్టగా — వారికి "అరుణ" అని పేరు పెట్టారు. "అరుణం" అంటే ఉదయం వెలుగని, ఆ బోనస్ చట్టం కార్మికుల జీవితాల్లో వెలుగుని తెచ్చిందని గుర్తుగా ఆ పేరు పెట్టారు.

రష్యా పర్యటనలో కార్మిక చట్టాలు, లాభాల్లో వాటా పద్ధతులు నేర్చుకొని వచ్చిన విఠల్ రావు, కొమరయ్య, వంగ రాజేశ్వరరావు తదితరుల కృషితో సింగరేణిలో లాభాల బోనస్ పద్ధతి అమలులోకి వచ్చింది.

సింగరేణి దీపావళి బోనస్ - 2025 ముఖ్యాంశాలు

గత సంవత్సరం చెల్లింపు: రూ.358 కోట్లు

ఈ సంవత్సరం చెల్లింపు: రూ.400 కోట్లు

లబ్ధిదారులు: 39,500 మంది కార్మికులు

ఒక్కో కార్మికుడికి బోనస్: రూ.1.03 లక్షలు

చెల్లింపు తేదీ: అక్టోబర్ 18 (శనివారం)రోజున అని బోనస్ సర్క్యులర్ విడుదల చేసిన యాజమాన్యం

సేకరణ: ఏఐటీయూసీ ఆర్ జీవన్ బ్రాంచ్ కార్యదర్శి తడుపునూరి రమేశ్ కుమార్

# టీబీజీకేస్ ఆర్‌జీ1 ఏరియా జీఎం ఆఫీస్ ఫిట్ సెక్రటరీగా ఉప్పరి రాజ్‌కుమార్



**పెద్దపల్లి/గోదావరిఖని, అక్టోబర్ 16 (డీడీ9 వార్త):**

తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం (టీబీజీకేస్) ఆర్‌జీ1 ఏరియా జీఎం ఆఫీస్ ఫిట్ సెక్రటరీగా ఉప్పరి రాజ్‌కుమార్‌ను ఆర్‌జీ1 ఉపాధ్యక్షులు వడ్డేపల్లి శంకర్ నియమించారు. ఈ మేరకు గోదావరిఖనిలోని టీబీజీకేస్ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన జీఎం ఆఫీస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ సందర్భంగా వడ్డేపల్లి శంకర్ మాట్లాడుతూ... "గతంలో టీఆర్ఎస్, టీబీజీకేస్ హయాంలో 15,000 మందికి కారుణ్య నియామకాల ద్వారా ఉద్యోగాలు లభించాయి. ప్రస్తుతం మెడికల్ బోర్డు ఎత్తివేయడం ద్వారా కుట్ర జరుగుతోంది. గుర్తింపు ప్రాతినిధ్య సంఘాలు ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో విఫలమయ్యాయి. ఉద్యోగులందరూ ఏకతాటిపైకి వచ్చి సంస్థ పరిరక్షణకు పోరాడాలని" పిలుపునిచ్చారు. ఉప్పరి రాజ్‌కుమార్ మాట్లాడుతూ... తన నియామకానికి సహకరించిన అధ్యక్షులు మిర్యాల రాజి రెడ్డి, నూనె కొమరయ్య, పర్లపల్లి రవి, చెల్పూరి సతీష్, ఇందూరు సత్యనారాయణ, ప్రవీణ్, జలపతి రెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు. టీబీజీకేస్ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు.

# వాజేడు మండలంలో వాహనాల తనిఖీలు

**వాజేడు అక్టోబర్ 17 (డీడీ9 వార్త):**

వాజేడు నేషనల్ హైవే 163పై పోలీసులు వాహనాల తనిఖీలు నిర్వహించారు. వాజేడు ఎస్ఐ సతీష్ ఆధ్వర్యంలో పోలీసులు ప్రతి వాహనాన్ని ఆపి తనిఖీ చేశారు. రాకపోకలు సజావుగా సాగడానికి, అనుమానాస్పద వాహనాలు గుర్తించడానికి పోలీసులు జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నారు. ప్రజలు సహకరించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు.




# బీసీ రిజర్వేషన్‌ల సాధనకై బంద్ విజయవంతం చేయాలని కాంగ్రెస్ పిలుపు

**పెద్దపల్లి, అక్టోబర్ 17 (డీడీ9 వార్త):**

బీసీ రిజర్వేషన్‌ల సాధనకై రాష్ట్రవ్యాప్తంగా బీసీ జేఏసీ పిలుపునిచ్చిన రేపటి బంద్‌ను విజయవంతం చేయాలని పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్‌ఠాకూర్ పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా ఆయన జిల్లా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలకు సందేశం పంపారు. అందులో మాట్లాడుతూ...

18102025న రాష్ట్రవ్యాప్తంగా జరగబోయే బీసీ బంద్ కార్యక్రమాలకు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇప్పటికే మద్దతు ప్రకటించింది. అందువల్ల పెద్దపల్లి జిల్లా పరిధిలోని అన్ని మండలాలు, గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని బంద్‌ను విజయవంతం చేయాలి.

బీసీల రిజర్వేషన్ల సాధన కోసం కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉంది.

అదే సమయంలో బీసీల హక్కులను అడ్డుకునే బీఆర్ఎస్, బీజేపీ పార్టీల వైఖరిని ప్రజలకు తెలియజేయాలి" అని రాజ్‌ఠాకూర్ అన్నారు.

అలాగే పార్టీ అనుబంధ సంఘాలు —ఎస్.సీ., బీసీ., మైనారిటీ, మహిళ, యువజన, విద్యార్థి విభాగాల నాయకులు అందరూ సమిష్టిగా బంద్‌లో పాల్గొని బీసీ రిజర్వేషన్ల సాధనకు కాంగ్రెస్ పార్టీ చేస్తున్న కృషిని ప్రజల్లో విస్తృతంగా వివరించాలని సూచించారు. అందరూ పార్టీ కండువాలు ధరించి, జెండాలతో బందులో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.



# జస్టిస్ బి.ఆర్ గవాయ్ పై "దాడికి" నిరసనగా తాసిల్దార్ కార్యాలయం ముందు ఆందోళన

**అక్టోబర్ 17, డి డి 9 వార్త వెంకటాపురం (నూగురు).**



మందకృష్ణ మాదిగ ఆదేశాలమేరకు ములుగు జిల్లా నూగురు వెంకటాపురం తహసిల్దార్ కార్యాలయం ముందు నిరసన.ఎమ్మార్పీఎస్ వెంకటాపురం వాజేడు మండల ఇన్చార్జి వావిలాల స్వామి మాదిగ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ అక్టోబర్ 7, 2025 న భారత సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయి బెంచ్ మీద లాయర్ల వాదనలు వింటున్న సమయంలో రాకేష్ కిషోర్ అనే వ్యక్తి షూస్ విసిరి దాడికి పాలు పడదాన్ని నిరసిస్తూ నూగురు వెంకటాపురం కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో హాజరై మాట్లాడుతూ చీఫ్ జస్టిస్ మీద జరిగిన దాడి అనాగరికమైంది. ఈ దాడి ప్రజాస్వామిక స్ఫూర్తి, రాజ్యాంగం మీద జరిగిన దాడిగానే ఉన్నది. ఈ దాడి సమస్త భారతీయులను దిగ్భ్రాంతికి గురి చేసింది. దళిత, పీడిత వర్గాల ప్రజలను తీవ్ర మనోవేదనకు గురి చేసిందిఅనీ, దళితుడైన బిఆర్ గవాయి సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ కావడం కొన్ని ఆధిపత్య శక్తులు అహంపూరితంగా ఈ దాడికి తెగపడ్డారని కావున ఈ దాడికి పాల్పడ్డ వ్యక్తి మీద తక్షణమే కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలి అని, అలాగే దాడికి వెనుక ఉన్న శక్తులను గుర్తించి వారికి శిక్షలు పడేలా ఈ ఘటన మీద సమగ్రమైన దర్యాప్తు జరిపించాలని అందుకోసం సుప్రీం కోర్టులో అనుభవం కలిగిన ప్రజాస్వామిక దృక్పథం కలిగిన రిటైర్డు జడ్జీలను దర్యాప్తు కోసం నియమించాలని అలాగే ఇలాంటి ఘటనలు ఉన్నత న్యాయవ్యవస్థల్లో పునరావృతం కాకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తగిన చర్యలు తీసుకోవాలని ఈ డిమాండ్లను తక్షణమే పరిగణలోని తీసుకొని తగిన చర్యలు తీసుకోవాలని తమరి ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరుతున్నాం అని తహసిల్దార్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టి, అనంతరం తహసిల్దార్ కి వినతిపత్రం అందజేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు వేల్పుల మల్లేష్ మాదిగ ఎమ్మార్పీఎస్ మండల సీనియర్ నాయకులు యాసం మహేష్ మాదిగ, కోగిల మల్లికార్జున్ మాదిగ , ఎమ్మార్పీఎస్ మండల సీనియర్ నాయకులు యాసం రమేష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల నాయకులు వేల్పుల రాజు ,మాదిగ చెన్నం గౌతం మాదిగ, పుల్లూరు ముత్తయ్య మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ బందును విజయవంతం చేయాలి

- **బీసీ సంఘం యూత్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోడెల నరేష్**



**మంగపేట, అక్టోబర్ 17(డిడి9వార్త)**

మంగపేట మండల కేంద్రంలోని బీసీ సంఘాల ఆధ్వర్యంలో జరుగుతున్న రాష్ట్రవ్యాప్తంగా బీసీ బందు ప్రకటనకు జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ మద్దతు తెలుపుతూ మండల కేంద్రంలోని అన్ని దుకాణాలు బందుచేయాలని ప్రతీ ఒక్కరూ బీసీ బందుకు సహకరించాలని కోరుతున్నాం శనివారం ఉదయం రాజుపేట మొదలుకొని కమలాపురం అంబేద్కర్ సెంటర్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించబడును ఈ కార్యక్రమానికి అన్ని రాజకీయ మరియు అన్ని కులసంగాల నాయకులు, ప్రజాప్రతినిధులు, అనుబంధ సంఘాల నాయకులు, యువజన నాయకులు, మహిళా నాయకురాలు, పాల్గొని ఈ యొక్క బీసీ బందును విజయవంతం చేయాలని కోరుతున్నాం,

# రిజర్వేషన్ పోరులో వాడబలిజలు

- **వాటా వచ్చేంతవరకు పోరుబాటే**
- **నేటి బంద్ కు సంపూర్ణ మద్దతు**
- **రాష్ట్ర వాడ బలిజ సేవా సంఘం అధ్యక్షులు దర్రా దామోదర్**



**డి డి 9 వార్త వెంకటాపురం, అక్టోబర్ 17.**

బీసీలకు 42 శాతం సాధించే లక్ష్యంతో 18న తలపెట్టిన బంద్ కు ఓడ బలిజ సేవా సంఘం పూర్తిస్థాయి మద్దతును ప్రకటించినట్లు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడుదర్రా దామోదర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా జరిగే ఈ బంద్ లో బీసీలు స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు బీసీఏ రిజర్వేషన్లు క్యాటగిరి సీరియల్ నెంబర్ మూడులో వా ఓడడబలిజలు జనాభా అత్యధికంగా ఉన్న నేపథ్యంలో వాడబలిజలు అంతా ఈ పోరాటంలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు బీసీలందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని ఐక్యతను చాటాలని రిజర్వేషన్లు వాటా సాధించేంత వరకు పోరుబాట ఆప వద్దంటూ పిలుపునిచ్చారు

# బీసీ రిజర్వేషన్లపై జరగబోయే రాష్ట్ర "బంద్"నీ జయప్రదం చేయండి...

- **భద్రాచలం నియోజక వర్గపు మున్నూరు" కాపు " సంఘం కోఆర్డినేటర్ ధనపనేని వెంకటేశ్వరరావు.**



**అక్టోబర్ 17 డిడి 9 వార్త వెంకటాపురం (నూగురు).**

బీసీ రిజర్వేషన్లపై 18 వ తారీకు శనివారం రాష్ట్రవ్యాప్తంగా జరిగే బందును జయప్రదం చేయాలని భద్రాచలం నియోజవర్గ మున్నూరు కాపు కోఆర్డినేటర్ ధనపనేని వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని, మున్నూరు కాపులకు ప్రత్యేక స్థానం కల్పించాలని ఆయన తెలిపారు. మండల కేంద్రంలో గల, వ్యాపార, విద్య, వాణిజ్య సంస్థలు సహకరించా లని. ప్రజలందరూ ఈ బందులో స్వచ్ఛందంగా , శాంతియుతంగా పాల్గొని ఈ బందును జయప్రదం చేయవలసిందిగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వెంకటాపురం మండల మున్నూరు కాపు సంఘం అధ్యక్ష కార్యదర్శులు జక్కుల శ్యామ్ పటేల్, షేర్ రాంబాబు పటేల్, పడాల రమేష్, రంగయ్య నాయుడు పిలుపునిచ్చారు.





# అక్రమ కలప పట్టివేత.. 11 టేకు దుంగలు ,ట్రాక్టర్ సీజ్..

**అక్టోబర్ 17. డి డి 9 వార్త వెంకటాపురం( నూగురు).**

వెంకటాపురం మండల కేంద్రంలో గల ఫారెస్ట్ డివిజన్ ఏదిర సెక్షన్లో అక్రమంగా తరలిస్తున్న టేకు దుంగలను అటవీ శాఖ అధికారులు పట్టుకున్నారు. తెలంగాణ రాష్ట్ర సరిహద్దు పరిధి నుండి పెద్ద మొత్తంలో అక్రమంగా కలప రవాణా అవుతుందని ఫారెస్ట్ అధికారులకు సమాచారం అందింది. దీంతో అక్రమంగా కలప రవాణా చేస్తున్న బృందాన్ని వెంకటాపురం రేంజ్ కొత్తపేట అడ్డరోడ్లోఅధికారుల బృందం వల పన్ని పట్టుకుంది. సమాచారం అందుకున్న వెంటనే వెంకటాపురం రేంజ్ ఆఫీసర్ వంశి ఆధ్వర్యంలో సుమారు 15 మంది బీట్ అధికారులతో కూడిన బృందం రాత్రి 12 గంటల నుండి ఉదయం 3 గంటల దాకా వేచి ఉండి గమనిస్తూ చివరకు ట్రాక్టర్ ద్వారా తరలిస్తున్న టేకు దొంగలను గుర్తించారు. ఫారెస్ట్ అధికారులు గమనించిన కలప దొంగలు ట్రాక్టర్ , కలప దొంగలు అక్కడే వదిలేసి అడవిలోకి పరార్ అయ్యారు. ట్రాక్టర్ తో సహా దొంగలను అదుపులోకి తీసుకున్న ఫారెస్ట్ రేంజ్ అధికారులు మండల కేంద్రంలో గల రేంజ్ ఆఫీస్ కి వాటిని తరలించారు, స్వాధీనం చేసుకున్న టేకు దుంగల విలువ సుమారు రెండులక్షల రూపాయలు ఉంటుందని ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ వంశీకృష్ణ తెలిపారు, కలపను స్వాధీనం చేసుకొని కేసు నివేదికను ఉన్నత అధికారులకు పంపించామని తెలిపారు. ఎవరు అక్రమంగా కలపను తరలించిన ,అడవిలో చెట్లను నరికిన. ఉపేక్షించేది లేదని అయినా మీడియానీ ఉద్దేశించి మాట్లాడారు. ఈ దాడిలో ఏదిరా సెక్షన్ ఆఫీసర్ జయసింగ్ ,ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లువసంత్, చంద్రమోహన్, బేస్ క్యాంప్ సిబ్బంది పాల్గొన్నారు.



# సి .పి .ఆర్ పై అవగాహన సదస్సు..

**అక్టోబర్ 17 డిడి 9 వార్త వెంకటాపురం. (నూగురు).**

వెంకటాపురం మండల కేంద్రంలో ములుగు జిల్లా వైద్యాధికారుల ఆదేశాల మేరకు, మాత శిశు సంరక్షణ వైద్యాధికారి భాస్కర్ ఆధ్వర్యంలో సి. పి. ఆర్ పై అవగాహన సదస్సు స్థానిక జూనియర్ కళాశాల మరియు జిల్లా పరిషత్ పాఠశాల యందు నిర్వహించడం జరిగినది. ఈ సదస్సులో వైద్యాధికారి భాస్కర్ మాట్లాడుతూ.. ఈ రోజుల్లో వయసుతో సంబంధం లేకుండా గుండెపోటుతో చాలామంది చనిపోతున్నారని, గుండెపోటు వచ్చిన వారికి సి.పి. ఆర్ అనేది కీలక పాత్ర ప్రోత్సహిస్తుందని ఈ ప్రక్రియపై ప్రతి ఒక్కరు చైతన్యవంతం పొందాలి అని అన్నారు. గుండె ఆగి శ్వాస తీసుకో ఇబ్బంది కలుగుతున్నప్పుడు సి.పి. ఆర్ చేపడితే రక్త ప్రసరణ జరిగి ప్రాణాలు నిలుపుకోవచ్చని , విద్యార్థులకు డెమో రూపంలో తెలియజేశారు. గుండెపోటు పై అందరూ అవగాహన పెంచుకోవాలని దీని ద్వారా అకాల మరణాల నుంచి తప్పించుకోవచ్చు అని వైద్యాధికారి సూచించారు. ఈ అవగాహన సదస్సులో విద్యార్థులు, జిల్లా పరిషత్ పాఠశాల ఉపాధ్యాయులు, జూనియర్ కాలేజ్ లెక్చరర్లు, హెచ్.ఈ.ఓ కోటిరెడ్డి, స్టాఫ్ నర్స్ స్వప్న, ఏఎన్ఎం భారతమ్మ, హెల్త్ అసిస్టెంట్ రాఘవులు, ఆశ కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.




# గిరిజన గురుకులంలో విద్యార్థిని

## ఆత్మహత్యాయత్నం ప్రిన్సిపాల్, అధ్యాపకులకు ప్రమేయం లేదని స్పష్టం చేసిన ఆర్.సి.ఓ.

**భద్రాచలం, అక్టోబర్ 17 డిడి9 వార్త**

భద్రాచలం పట్టణంలోని తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల బాలికల కళాశాల (టి. జి.డబ్ల్యు.ఆర్.డి.సి) నందు ఈ నెల 15వ తేదీన జరిగిన సంఘటనపై ఆర్.సి.ఓ (గురుకులం) అరుణకు మారి వివరణ ఇచ్చారు. మహబూబాబాద్ జిల్లా బర్లగూడెం గ్రామానికి చెందిన ఎం. తులసి అనే ఇంటర్ మొదటి సంవత్సరం సీఈసీ విద్యార్థిని దసరా సెలవుల అనంతరం కళాశాలకు వచ్చిన తర్వాత ఈ ఆత్మహత్యాయత్నం జరిగింది. విద్యార్థిని తల్లితో ఇంట్లో గొడవపడి మనస్థాపన చెంది, అప్పుడే ఎలుకల మందును టమాటాలో కలిపి కొంత తీసుకున్నట్లు ఆర్.సి.ఓ తెలిపారు. నోట్లో వికారంగా ఉండటంతో మిగతా మందును తన బ్యాగులో దాచుకొని తండ్రి చెప్పడంతో కళాశాలకు వచ్చింది.

కళాశాలకు వచ్చిన తర్వాత తన ఊరి పిల్లలు సరిగా మాట్లాడకపోవడంతో మరింతగా మనస్థాపానికి గురై, దాచుకున్న ఎలుకల మందును తీసుకుంది. ఆ రోజు రాత్రి కడుపునొప్పి రావడంతో కళాశాలలో ఉన్న ఏ.ఎన్.ఎం.ను సంప్రదించగా, ఆమె నిలదీయడంతో ఎలుకల మందు తీసుకున్న విషయాన్ని వెల్లడించింది. వెంటనే ఆమెను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రాథమిక చికిత్స అందించారు. అనంతరం తల్లిదండ్రుల విన్నపం మేరకు మెరుగైన చికిత్స కోసం ఖమ్మంలోని ఆసుపత్రికి రిఫర్ చేసినట్లు ఆర్.సి.ఓ. వివరించారు. విద్యార్థిని తులసి స్వయంగా మాట్లాడుతూ, ఇంట్లో గొడవలు మరియు స్నేహితుల వలన కలిగిన మనస్థాపంతోనే ఆత్మహత్యకు పాల్పడ్డానని చెప్పిందని ఆర్.సి.ఓ తెలిపారు. ఈ సంఘటనలో ప్రిన్సిపాల్ గాని, అధ్యాపకులకు గాని ఎటువంటి ప్రమేయం లేదని ఆమె స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆర్.సి.ఓ కళాశాల పనితీరును ప్రశంసించారు. ఇక్కడ పనిచేసే ప్రిన్సిపాల్ మరియు అధ్యాపకులు విద్యార్థులకు నీట్, జేఈఈ వంటి ప్రవేశ పరీక్షలకు ప్రత్యేక కోచింగ్‌లు అందిస్తున్నారని తెలిపారు. దీని ఫలితంగా, 2024లో ఐఐటీలో ముగ్గురు మరియు ఇతర కోర్సులలో ముగ్గురు, అలాగే 2025లో ఐఐటీలో ఒకరు, నీట్‌లో నలుగురు మరియు ఇతర ప్రతిష్ఠాత్మక కళాశాలల్లో విద్యార్థులు సీట్లు సాధించగలిగారని వివరించారు








# జిల్లా వ్యాప్తంగా పాన్ షాపుల్లో పోలీసుల తనిఖీలు

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, అక్టోబర్ 17, డిడి 9 వార్త**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు చైతన్యం డ్రగ్స్ పై యుద్ధం అవగాహనా కార్యక్రమాలలో భాగంగా శుక్రవారం సాయంత్రం 4 గంటల నుండి 6 గంటల వరకు జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ఉన్న పాన్ షాపుల్లో పోలీస్ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. నిషేదిత గంజాయితో పాటు ఇతర మత్తు పదార్ధాలను నిర్మూలనే లక్ష్యంగా నిత్యం ఇలాంటి తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు తెలియజేసారు. కొత్తగూడెం, పాల్వంచ, ఇల్లందు, మణుగూరు, భద్రాచలం సబ్ డివిజన్ల వారీగా డిఎస్పీల ఆధ్వర్యంలో పోలీస్ జాగిలాల సహాయంతో ఈ తనిఖీలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. జిల్లాలో ఇప్పటికే గుర్తించిన గంజాయి హాట్ స్పాట్ నందు కూడా ఇట్టి తనిఖీలు చేపట్టడం జరిగిందన్నారు. ఎవరైనా నిషేదిత గంజాయి వంటి మత్తు పదార్ధాలను విక్రయించడం గానీ, రవాణా చేయడం గానీ, సేవించడం గానీ చేస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అదే విధంగా వీటితో పాటు ఇతర అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తుల సమాచారం తెలిస్తే స్థానిక పోలీసులకు గానీ, డయల్ 100 నకు గానీ ఫోన్ చేసి సమాచారం అందించాలని కోరారు. మన జిల్లాను మాదక ద్రవ్య రహిత జిల్లాగా మార్చడమే లక్ష్యంగా పనిచేస్తున్న పోలీస్ శాఖకు ప్రజలు కూడా సమాచారం అందించి సహకారం అందజేయాలని కోరారు.



# క్రీడల్లో గెలుపు ఓటములు సహజం: ఐటీడీఏ పీవో రాహుల్

- **బంగారు పతకాలు సాధించి భద్రాచలం ఐటీడీఏకు పేరు ప్రఖ్యాతులు తేవాలి**
- **డివిజన్ స్థాయి గిరిజన స్పోర్ట్స్ అండ్ గేమ్స్ ప్రారంభం**

**దుమ్ముగూడెం, అక్టోబర్ 17 (డిడి9 వార్త)**



క్రీడలలో గెలుపు ఓటములు సహజమని, గెలుపొందిన క్రీడాకారులు జిల్లా స్థాయి మరియు రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొని బంగారు పతకాలు సాధించి భద్రాచలం ఐటీడీఏకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ విద్యార్థులకు సూచించారు.

శుక్రవారం నాడు దుమ్ముగూడెం మండలం ఆర్లగూడెం గ్రామంలోని గిరిజన సంక్షేమ శాఖ బాలుర ఆశ్రమ పాఠశాలలో డివిజన్ స్థాయి గిరిజన స్పోర్ట్స్ అండ్ గేమ్స్ క్రీడలను ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థులకు నచ్చిన క్రీడలలో పాల్గొని మీ భవిష్యత్తును బంగారు బాటలో పయనించేలా చేసుకోవాలని పిలుపునిచ్చారు. క్రీడాకారుల ఉజ్వల భవిష్యత్తు కోసం గిరిజన సంక్షేమ శాఖ ద్వారా ఏ సహాయం కావాలన్నా తప్పనిసరిగా అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. క్రీడలలో పాల్గొనే విద్యార్థినీ విద్యార్థులు మీలోని ప్రతిభను, నైపుణ్యాలను వెలికి తీసుకురావాలని, ప్రతిరోజు చదువుతోపాటు మీరు కోరుకున్న క్రీడలపై కూడా ప్రత్యేక దృష్టి సారించి తప్పనిసరిగా సాధన చేస్తూ ఉండాలని కోరారు. మీరు అనుకున్న లక్ష్యం సాధించే వరకు విశ్రమించకూడదని సూచించారు. క్రీడలలో పాల్గొన్న విద్యార్థినీ విద్యార్థులు ఓటమి చెందినంత మాత్రాన నిరుత్సాహ పడకూడదని, తప్పనిసరిగా గెలవడానికి ప్రయత్నించాలని అన్నారు. అనంతరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి విద్యార్థులతో కలిసి టెన్నికాయిట్ మరియు వాలీబాల్ క్రీడలు ఆడి వారిలో ఉత్సాహాన్ని నింపారు. ఈ డివిజన్ స్థాయి క్రీడలలో 250 మంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొంటున్నందున వారికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా పూర్తిస్థాయిలో సౌకర్యాలు కల్పించాలని, సంబంధిత పీఈటీలు వారికి ఇష్టమైన క్రీడలలో తర్ఫీదు ఇవ్వాలని ఆయన అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారి అశోక్, పాఠశాల హెచ్ఎంలు సోమశేఖర్, నరసింహారావు, శ్రీనివాసరావు, క్రీడల సెక్రటరీ వసంత్, పీడీలు హరికృష్ణ, వెంకటేశ్వర్లు, జయ, పీఈటీలు వెంకటేశ్వర్లు, బాబురావు, పార్వతి, ఉపాధ్యాయులు హనుమంతు, లక్ష్మణరావు, సర్వేశ్వరరావు, రాజు, వెంకటేశ్వర్లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనులకు అన్యాయం జరుగుతోంది

- **బిటిపిఎస్ లో నూరుశాతం పనులు కేటాయించాలి**

**మణుగూరు, అక్టోబర్ 17, డిడి9 వార్త**

భద్రాద్రి పవర్ ప్లాంట్ లో విటీడీఏ (విలేజ్ ట్రైబల్ డెవలప్మెంట్ ఏజెన్సీ)లకు పనులు కేటాయించేలా ఆదేశాలు జారీచేయాలని బిటిపిఎస్ విటీడీఏ సొసైటీ గిరిజన (కోయ) కాంట్రాక్టర్స్ జేఏసీ ఆధ్వర్యంలో శుక్రవారం బిటిపిఎస్ గేటుముందు సుమారు మూడు గంటలకు పైగా ధర్నా నిర్వహించారు.

ప్రభావిత వీటీడీఏ ఆదివాసి సొసైటీలకు, ఆదివాసి గ్రామాల కాంట్రాక్ట్ ఫార్ములకు నిర్దిష్ట శాతం పనులు కేటాయించవలసినట్లు ఆదేశాలు ఉన్నప్పటికీ ప్రస్తుత స్థానిక టీఎస్ జెన్కో అధికారులు స్థానిక రాజకీయ నాయకులు, నియమిత బిల్డర్లు అనుచరులు తమ ప్రభావం ఉపయోగించి మా ఆదివాసి గిరిజనులకు పనులకు బదులుగా ఇతర పనులు కేటాయిస్తున్నారన్నారు.

షెడ్యూల్ చేయబడిన పనులలో బాయిలర్ టర్బైన్ ఈ.ఎస్.పి పంప్ హౌస్ సర్వీస్ బిల్డింగ్ మెయింటెనెన్స్ గార్డెన్ క్లీనింగ్ కోల్ క్లీనింగ్ మొదలైన అన్ని బీటీపీఎస్ సి ఈ పరిధిలో ఉన్న అన్ స్కిల్డ్, సెమి స్కిల్ మెయింటెనెన్స్ పనులు అయినప్పటికీ మాకు ఇప్పటి వరకు ఏ విధమైన ఉపాధి కల్పించలేదన్నారు. 2018 ఐటీడీఏ పీవో సర్క్యులర్ ప్రకారము ప్రభావిత ఆదివాసి సొసైటీలకు పనులు వెంటనే కేటాయించాలని ఆదేశాలు జారీ చేయవలసిందిగా కోరారు. మా హక్కును హరించే విధంగా జరుగుతున్న టెండర్ ప్రక్రియలో అవినీతి మరియు అక్రమాలపై తక్షణమే విచారణ జరిపి సంబంధిత కాంట్రాక్టర్లను నిలిపివేయాలని కోరారు. బిటిపిఎస్ టెండర్లల్లో పినపాక నియోజకవర్గం అని పేర్కొనడం సరికాదని టెండర్లో బిటిపిఎస్ జెన్కో అని ఉండాలని పినపాక నియోజకవర్గం అని పేర్కొనడం వలన స్థానిక ఆదివాసి గిరిజన సమాజానికి అన్యాయం జరుగుతున్నదన్నారు. మా భూములను ప్రభుత్వ అవసరాల పేరుతో స్వాధీనం చేసుకొని మాకు జీవన ఉపాధి లేకుండా చేశారని.. ఈ కారణంగా మేము ఇతర ప్రాంతాలకు వెళ్లి పనులు చేయవలసిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తంచేశారు. లంచాలు తీసుకొని గిరిజనేతరులకు పనులు కేటాయించడం మానుకోవాలన్నారు. సీ ఈ పరిధిలో ఉన్న పనులు పిఓ 2018 లో ఇచ్చిన సర్క్యులర్ ప్రకారము నూరు శాతం పనులు ఆదివాసి గిరిజనులకే కేటాయించాలని ఉంది. కానీ ప్రస్తుతం సీఈ కార్యాలయంలో కొంతమంది అధికారులు లంచాలు తీసుకుంటూ బిటిపిఎస్ ప్రభావిత గ్రామాల ఆదివాసులకు అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. బి టి పి ఎస్ లో ఉన్న అన్ని డివిజనల్ అన్స్కిల్డ్ మరియు సెమీ స్కిల్డ్ వర్కులు బాయిలర్ టర్బైన్ కూల్ క్లీనింగ్ ఈఎస్పి బిల్డింగ్ మెయింటెనెన్స్ గార్డెన్ క్లీనింగ్ మొదలైన పనులు అన్నియు స్థానిక ఆదివాసులకే వందశాతం కేటాయించాలని డిమాండ్ చేశారు.



# చర్ల ప్రాంతంలో ప్రభుత్వ , ప్రైవేట్ ఆస్పత్రులు, ల్యాబ్‌ల పై తనిఖీలు

- **నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు అర్హతకు మించి వైద్యం చేయవద్దు,**
- **ఐటీడీఏ ధరల ప్రకారమే టెస్టులు: ఏడీఎంహెచ్వో డాక్టర్ సైదులు**
- **నిబంధనలు పాటించని ల్యాబ్ సీజ్, కొన్ని ఆస్పత్రులకు నోటీసులు**

**చర్ల, అక్టోబర్ 17 (డిడి9 వార్త)**

ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి బి. రాహుల్ ఆదేశాల మేరకు చర్ల మండలంలోని ప్రైవేట్ ఆస్పత్రులు, ల్యాబ్‌లను తనిఖీ చేసినట్లు అడిషనల్ డిస్ట్రిక్ట్ మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ (ఏడీఎంహెచ్వో) డాక్టర్ సైదులు తెలిపారు. శుక్రవారం నాడు ఆయన చర్ల మండలంలోని సత్య నారాయణపురం పీహెచ్‌సీ (ప్రాథమిక ఆరోగ్య కేంద్రం)తో పాటు చర్లలోని సీహెచ్‌సీ (కమ్యూనిటీ హెల్త్ సెంటర్) ను సందర్శించారు. ఈ సందర్భంగా పీహెచ్‌సీలోని రికార్డులను పరిశీలించి, రోగులకు అందుతున్న వైద్య సేవలు, సదుపాయాలపై రోగులను నేరుగా అడిగి తెలుసుకున్నారు. అనంతరం డాక్టర్ సైదులు మాట్లాడుతూ... ప్రైవేటు ఆసుపత్రులు నిర్వహిస్తున్న డాక్టర్లు తమ అర్హతకు మించి వైద్యం చేయకూడదని స్పష్టం చేశారు. రోగులకు సంబంధించిన ఇతర టెస్టులు నిర్వహించే ల్యాబ్‌లు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సూచించిన ధరల ప్రకారమే పరీక్షలు నిర్వహించి, డబ్బులు వసూలు చేయాలని ఆదేశించారు. ప్రతి ల్యాబ్ వద్ద వివిధ టెస్టులకు సంబంధించిన ధరల పట్టిక తప్పనిసరిగా ప్రదర్శించాలని సూచించారు.





**ప్రైవేట్‌కు రెఫర్ చేయవద్దు**

ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వచ్చే రోగులను ఇష్టానుసారంగా ఇతర టెస్టుల కోసం ప్రైవేట్ ల్యాబ్‌లకు రెఫర్ చేయకూడదని, ప్రతి టెస్టు ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోనే జరగాలని ఆయన సిబ్బందిని ఆదేశించారు.

**గిరిజనుల పట్ల ప్రత్యేక శ్రద్ధ**

ముఖ్యంగా మారుమూల ప్రాంతాల నుంచి, గిరిజన గ్రామాల నుంచి వచ్చే గిరిజనుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, గర్భిణీ స్త్రీల పట్ల ప్రత్యేక జాగ్రత్తలు పాటించాలని సూచించారు. వర్షాలు తగ్గుముఖం పట్టినప్పటికీ సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని, అందుకు అనుగుణంగా పీహెచ్‌సీలలో సరిపడా మందులు ఉంచుకోవాలని, సిబ్బంది సమయపాలన పాటించాలని ఆదేశించారు. తనిఖీల్లో భాగంగా నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ఒక ప్రైవేట్ ల్యాబ్‌ను సీజ్ చేయడంతో పాటు, మరికొన్ని ప్రైవేటు ఆసుపత్రులకు నోటీసులు జారీ చేసినట్లు డాక్టర్ సైదులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పాయం శ్రీనివాస్, డాక్టర్లు శ్రీధర్, నగేష్ మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బీసీ జేఏసీ బంద్‌కు కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు

- **మల్లె దుర్గారావు**

**వాజేడు, అక్టోబర్ 17 (డీడీ9 వార్త)**

రేపు జరగబోయే బీసీ సంఘాల జేఏసీ ఇచ్చిన రాష్ట్రవ్యాప్త బంద్‌కు కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. రాహుల్ గాంధీ పిలుపు మేరకు, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ సూచనలతో పార్టీ ఓబీసీ ఉపాధ్యక్షులు మల్లె దుర్గారావు ఈ నిర్ణయం ప్రకటించారు. ఈ సందర్భంగా మల్లె దుర్గారావు మాట్లాడుతూ — "దేశంలో కుల సర్వేల ప్రారంభానికి శ్రీకారం చుట్టిన రాహుల్ గాంధీ ఎన్నికల సమయంలో ప్రకటించిన కామారెడ్డి డిక్లరేషన్‌కు మేము కట్టుబడి ఉన్నాము అని తెలిపారు. బీసీ రిజర్వేషన్ల అంశంలో ఎట్టి పరిస్థితుల్లోనూ వెనకడుగు వేయము," అని స్పష్టం చేశారు. బీసీ సంఘాల జేఏసీ బంద్ కు కేంద్ర ప్రభుత్వానికి కనువిప్పు కలిగించేల బిసిలం అందరం ఐక్యంగా ఆకాంక్షించారు. వాజేడు మండలంలోని కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు బంద్‌కు మద్దతుగా చురుకుగా



పాల్గొనాలని బంద్ ను విజయవంతం చేయాలని కార్యకర్తలు కోరారు.

# తల్లి ఆరోగ్యమే బిడ్డకు శ్రీరామ రక్ష

- **భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు.**

**భూపాలపల్లి అక్టోబర్ 17 (డిడి 9 వార్త)**

తల్లి ఆరోగ్యమే బిడ్డకు శ్రీరామ రక్ష అనిభూపాలపల్లి శాసనసభ్యులు సత్య నారాయణ రావు అన్నారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయంలో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన పోషణ మాస ముగింపు ఉత్సవాలలో కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి పాల్గొన్నారు. జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పోషణ మాసంలో రాష్ట్ర స్థాయిలో మన జిల్లాకు 4వ స్థానం లభించడం పట్ల మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ సిబ్బందిని అభినందించారు. చిన్నారులు వ్యాధుల బారిన పడకుండా, ఆరోగ్యవంతంగా తీర్చిదిద్దే బాధ్యత అంగన్‌వాడి సిబ్బందిపై ఉందని తెలిపారు. తల్లి, బిడ్డ ఆరోగ్య పరిరక్షణపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని సూచించారు. ఇళ్లలో సహజ సిద్ధంగా లభించే మునగ, కరివేపాకు వంటి ఆకు కూరలను ఆహారంలో చేర్చుకోవాలని, ఇవి శరీరానికి పుష్టి, శక్తిని అందిస్తాయని చెప్పారు. తల్లి పాలు బిడ్డ ఆరోగ్యానికి అత్యంత శ్రేయస్కరమని, ఆహార అలవాట్లపై మహిళల్లో చైతన్యం పెంపొందించాలని సూచించారు. గర్భిణీలు ఆరోగ్యవంతంగా ఉండేందుకు తగిన ఆహారం, పోషకాహారం గురించి విస్తృత ప్రచారం చేయాలని అన్నారు. సంక్షేమ కార్యక్రమాల్లో భూపాలపల్లి జిల్లాను ప్రథమ స్థానంలో నిలిపేందుకు




అందరూ సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం పాఠశాలలు, అంగన్‌వాడి కేంద్రాలు, వసతి గృహాల్లో అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ చిన్నారులు, గర్భిణీలు, బాలింతలకు పౌష్టికాహారం అందించేందుకు నెల రోజుల పాటు నిర్వహించిన పోషణ మాసోత్సవాలను విజయవంతంగా నిర్వహించారని తెలిపారు. పోషణ లోపం ఉన్న చిన్నారులను గుర్తించి, వారిని పరిపూర్ణ ఆరోగ్య వంతులుగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ఇలాంటి పిల్లల ఆరోగ్య పరిరక్షణపై అంగన్ వాడి సిబ్బంది ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. పిల్లల ఎత్తు, బరువును ఎప్పటికప్పుడు పరిశీలించి ఆన్లైన్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. ఆరోగ్యవంతమైన సమాజం కోసం అందరూ సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ క్రమంలో చిన్నారులకు బాలామృతం, న్యూట్రిషన్ సప్లిమెంట్లు అందించడంలో నిర్లక్ష్యం లేకుండా చూడాలని సూచించారు. అంగన్ వాడి కేంద్రాలు పిల్లల అభివృద్ధి కేంద్రాలుగా, ప్రీ స్కూల్‌ల తరహాలో ఉండేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. నెల రోజుల పాటు షెడ్యూల్ ప్రకారం వివిధ కార్యక్రమాలు నిర్వహించిన అంగన్ వాడి సిబ్బందిని అభినందించారు. అంగన్ వాడి సేవల్లో భూపాలపల్లి జిల్లాను రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలపాలని ఆకాంక్షించారు. అనంతరం గర్భిణీలకు సీమంతం, చిన్నారులకు అక్షరాభ్యాసం, అన్నప్రాసన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ట్రైని డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి, సంక్షేమ అధికారి మల్లీశ్వరి, వైద్యాధికారి డాక్టర్ మధుసూదన్, డిఈఓ రాజేందర్, మెప్మా పీడీ రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలంలో కార్తీక శోభ

- **ప్రత్యేక పూజలు, సత్యనారాయణ వ్రతాలు**
- **క్షీరాబ్ది ద్వాదశికి రామయ్య 'జగన్మోహిని' అలంకారం**

**భద్రాచలం, అక్టోబరు 17 (డిడి9 వార్త):**

భద్రాచల పుణ్యక్షేత్రంలోని శ్రీ సీతా రామచంద్రస్వామి వారి ఆలయంలో ఈ నెల 23 నుంచి ప్రారంభం కానున్న కార్తీక మాసంను పురస్కరించుకుని ఆలయంలో ప్రత్యేక పూజలు, వ్రతాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ పవిత్రమైన కార్తీక మాసంలో భక్తుల కోసం వివిధ రకాల పూజలతో పాటు సామూహిక సత్యనారాయణస్వామి వ్రతాలను నిర్వహించనున్నారు.



**కార్తీకంలో ప్రత్యేక వ్రతాలు**

కార్తీక మాసంలో వచ్చే ప్రతి శని, ఆది, సోమవారాలలో పాటు రెండు ఏకాదశులు, ద్వాదశులు, పౌర్ణమి (పూర్ణిమ) రోజుల్లో ఆలయంలో సామూహిక సత్య నారాయణస్వామి వ్రతాలు జరుగుతాయని ఆలయ అధికారులు తెలిపారు.

**జగన్మోహిని అలంకారంలో శ్రీరాముడు**

కార్తీక మాసంలో అత్యంత ముఖ్యమైన రోజులలో ఒకటైన క్షీరాబ్ది ద్వాదశిని పురస్కరించుకుని వచ్చే నెల (నవంబరు) 2వ తేదీన భద్రాద్రి రామయ్య భక్తులకు ప్రత్యేక దర్శనం ఇవ్వనున్నారు. శ్రీ సీతారామచంద్రస్వామి వారు ఆ రోజున జగన్మోహిని అలంకారంలో భక్తులకు దర్శనమివ్వనున్నారు.

**ఇతర కార్యక్రమాలు**

వీటితో పాటు, నవంబరు 10వ తేదీ నుంచి ఆలయంలో శ్రీరామ పునర్వసు దీక్షలు ప్రారంభం కానున్నాయి. అలాగే, ఈ నెల 28వ తేదీన శ్రీ విశ్వక్సేనుల వారి తిరునక్షత్రాన్ని పురస్కరించుకుని ఆలయంలో స్నపన తిరుమంజనం వైభవంగా నిర్వహించబడుతుంది.





# కోటగుళ్ళకు పూర్వ వైభవం తెస్తాం

- అభివృద్ధి కోసంరూ 55 కోట్లతో కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు
- ఆలయాన్ని అన్ని హంగులతో తీర్చిదిద్దుతాం
- జిల్లాకే తలమానికంగా కోటగుళ్ల ను నిలుపుతాం
- భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు
- రాష్ట్ర పురావస్తు మ్యూజియంల శాఖ డైరెక్టర్ అర్జున్ రావు లతో కలిసి సందర్శన

గణపురం,:కోటగుళ్ళకు కాకతీయుల నాటి వైభవం తెస్తామని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శుక్రవారం ఆయన రాష్ట్ర పురావస్తు మ్యూజియంల శాఖ డైరెక్టర్ అర్జున్ రావు లతో కలిసి కోట గుళ్లను సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గణపురం మండల కేంద్రంలోని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ సముదాయం పునరుద్ధరించి పూర్వ వైభవాన్ని తెచ్చి భావితరాలకు అందిస్తామని ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఈ గుడిల అభివృద్ధికి 55 కోట్లతో కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు సమర్పించామని, ఇంకా 25 కోట్లు అవసరం ఉన్నాయని డిపిఆర్ తయారుచేసి కేంద్ర ప్రభుత్వానికి సమర్పించామన్నారు.నియోజకవర్గం లోని పాండవుల గుట్టలు, గొడవటంచ, బుగులోని వెంకటేశ్వర స్వామి క్షేత్రాలు, మైలారం గుట్టలకు నిధులు మంజూరు చేయించనున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. పురావస్తు శాఖ డైరెక్టర్ అర్జున్ రావు మాట్లాడుతూ ఎమ్మెల్యే సూచనల మేరకు భూపాలపల్లి నియోజకవర్గంలో అన్ని దేవాలయాల అభివృద్ధి చేస్తామన్నారు. కోటగుళ్ల సందర్శన అనంతరం మండల కేంద్రంలో రెడ్డి గుడిని సందర్శించి ఆలయ పరిసరాలను పరిశీలించారు. త్వరితగతిన రెడ్డి గుడి సర్వే పూర్తి చేసి నివేదిక సమర్పించాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డిడి లు ఇన్చార్జ్ నర్సింగ్ నాయక్ , నాగరాజు అసిస్టెంట్ డైరెక్టర్ బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

# సాక్షి ఎడిటర్, విలేకరులపై వేధింపులు తగదు!

- పత్రికా స్వేచ్ఛను కాపాడాలి: భద్రాచలం జర్నలిస్టుల డిమాండ్

**భద్రాచలం అక్టోబర్ 17 డిడి9 వార్త**




ప్రజల తరపున పోరాడుతున్న సాక్షి దినపత్రిక గొంతు నొక్కడానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం మరోసారి పోలీసుల ద్వారా ప్రయత్నించడాన్ని భద్రాచలం పట్టణానికి చెందిన జర్నలిస్టు సంఘాల నాయకులు తీవ్రంగా ఖండించారు. ఇటీవల ఏపీలో కల్తీ మద్యంపై సాక్షిలో ప్రచురించిన వార్తకు సంబంధించి, గడిచిన ఐదు రోజుల్లో ఏకంగా మూడుసార్లు సాక్షి ఎడిటర్ ఆర్. ధనుంజయ రెడ్డికి నోటీసులు అందజేయడానికి హైదరాబాద్‌లోని ప్రధాన కార్యాలయం వరకు పోలీసులు వెళ్లడాన్ని నిరసిస్తూ... శుక్రవారం భద్రాచలంలోని అంబేడ్కర్ సెంటర్‌లో జర్నలిస్టులు ఆందోళన చేపట్టారు.

**- నల్ల బ్యాడ్జీలతో నిరసన**

సాక్షి యాజమాన్యం, ఎడిటర్ ధనుంజయ రెడ్డితో పాటు, ఆ సంస్థలో పనిచేస్తున్న విలేకర్ల పై ఏపీ ప్రభుత్వం కక్ష కట్టి వ్యవహరిస్తున్న తీరుకు నిరసనగా భద్రాచలానికి చెందిన వివిధ జర్నలిస్ట్ సంఘాల నాయకులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. సాక్షి ఎడిటర్ ధనుంజయ రెడ్డిపై పెట్టిన తప్పుడు కేసులను తక్షణమే ఎత్తివేయాలని, పత్రికా స్వేచ్ఛను కాపాడాలని, వార్త సోర్స్ గోప్యతను పాటించాలని, జర్నలిస్టుల హక్కులను కాపాడాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. అనంతరం అంబేడ్కర్ విగ్రహానికి వినతి పత్రాన్ని సమర్పించారు.

**- దౌర్జన్యానికి పాల్పడటం దారుణం**

అనంతరం ప్రెస్ క్లబ్ ఆఫ్ భద్రాచలం అధ్యక్షులు, తెలంగాణ ఐజేయూ కమిటీ సభ్యులు బీ.వీ రమణా రెడ్డి, జిల్లా కార్యదర్శి ఆనంద్ మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సాక్షి ఎడిటర్ ధనుంజయ రెడ్డిని అకారణంగా వేధింపులకు గురిచేయడాన్ని, సాక్షి కార్యాలయాల్లోకి జొరబడుతూ దౌర్జన్యానికి పాల్పడటాన్ని జర్నలిస్టుల లోకం ఏకగ్రీవంగా ఖండిస్తున్నదని తెలిపారు. ఇలాంటి సంఘటనలు పత్రికా స్వేచ్ఛకు గొడ్డలిపెట్టులాంటివని ఆవేదన వ్యక్తం చేశారు. "ఎడిటర్ స్థాయి వ్యక్తిని నిర్బంధించడం, ఆయనపై ఒత్తిడి తీసుకురావడం, కేసులు పెట్టడం, నోటీసులకు సంబంధించిన వివరణ ఇచ్చే సమయం కూడా ఇవ్వకుండా కక్షపూరితంగా వ్యవహరించడం చాలా దారుణం. పత్రికా స్వేచ్ఛకు ఉన్న నిబంధనలను కూడా కాలరాస్తున్నారు. ప్రతి ఒక్క జర్నలిస్ట్ దీనిపై స్పందించి, అందరూ ఐక్యంగా ఎదుర్కోవాలి" అని రమణా రెడ్డి, ఆనంద్ పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ధనుంజయ రెడ్డిపై పెట్టిన కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ, భద్రాచలం సబ్ కార్యాలయంలో వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రింట్ మీడియా జర్నలిస్టులు సాక్షి జిల్లా బ్యూరో కృష్ణ గోవింద్, భద్రాచలం సాక్షి ఆర్సీ జక్కిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, దుద్దుకూరి జ్ఞానేందర్, సత్యానంద్, దిలీప్, దుర్గా ప్రసాద్ రెడ్డి, బొల్లె రాంబాబు, విజయ్, రంజిత్ నాయక్, బండారి మహేష్, కాటా సత్యం, మురళి, రవికుమార్, సాయి కౌశిక్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు ఈశ్వర్, ప్రసాద్ యాదవ్, ప్రేమ్, నాగేశ్వరరావు, జగన్, ప్రదీప్, పాకాల శివ గౌడ్, శేఖర్, కరకు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# మృతుడి కుటుంబానికి అండగా నిలిచిన రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి కుంజ సూర్య

- మృతుడి దశ దిన కర్మకు ఆర్థిక సహాయం గా 10000/- రూపాయలు అందించిన రాష్ట్ర మంత్రి వర్యులు సీతక్క తనయుడు , రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి కుంజ సూర్య .

**తాడ్వాయి (అక్టోబర్ 17 డిడి 9 వార్త) :-**

బీరెల్లి గ్రామానికి చెందిన బాసానీ రామకృష్ణ గారు ఇటీవల అనారోగ్యం కారణంగా మృతి చెందగా రాష్ట్ర మంత్రి వర్యులు సీతక్క గారి తనయుడు , రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి కుంజ సూర్య గారికి సమాచారం ఇవ్వగా వెంటనే మృతుడి దశ దిన కర్మకు ఆర్థిక సహాయంగా 10000/పది వేల రూపాయలు వారి చొరవతో స్థానిక మాజీ సర్పంచ్ బెజ్జూరి శ్రీనివాస్ గారు కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలసి వారి కుటుంబాన్ని పరామర్శించి 10000/ రూపాయలను బాధిత కుటుంబానికి అందించారు... ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ గ్రామ కమిటీ అధ్యక్షులు ముక్కోటి కోటేశ్ , మాజీ ఎంపీటీసీ ఇర్స వడ్ల నారాయణ , మండల నాయకులు వంగరి సదానందం , దాసరి శివానంద్ ,దాయ వెంకటేశ్వర్లు , ఆలం సాంబశివ రావు , వంగరి సదయ్య , సింగిల్ విండో డైరెక్టర్ కాయితి లింగా చారీ , జాజ శివ , వంగరి రమేష్ , మాసంపెల్లి సుధాకర్ , వంగరి అజయ్ , బేజ్జూరి వెంకన్న , కెక్కార్ల వెంకటేష్ , కామారం బక్క రాజు కుమార్ , తదితరులు పాల్గొన్నారు.




# బి సి లకు 42%రిజర్వేషన్ బంద్ ను విజయవంతం చేయండి

- **పట్టణ ప్రజలకు బీఆర్ఎస్ పిలుపు.**

**భద్రాచలం, అక్టోబరు 17 డిడి9 వార్త**

నేడు రాష్ట్ర వ్యాప్తంగా తలపెట్టిన బీసీ సంఘాల రాష్ట్ర బంద్ కు ప్రజలందరూ సహకరించాలని బీఆర్ఎస్ మండల కన్వీనరు ఆరోజు సునీల్ కుమార్, కో కన్వీనరు రేపాక పూర్ణ చంద్రరావులు పేర్కొన్నారు. శుక్రవారం భద్రాచలంలో జరిగిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రభుత్వం జీవోల పేరుతో బీసీ రిజర్వేషన్లు కల్పిస్తామని కాలయాపన చేస్తూ బీసీలను మోసం చేస్తుందని తక్షణమే బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని అన్నారు. న్యాయస్థానాల ద్వారా కాలయాపన చేస్తూ ప్రజలను మభ్యపెడుతున్నారని ప్రభుత్వం కు వ్యతిరేకంగా జరిగే బీసీ సంఘాల తెలంగాణ బంద్ కు వ్యాపారులు, ఉద్యోగులు, ప్రజలందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు.




# బాలల జన్మదినం..వనవాసీ కి వితరణం

**చర్ల, అక్టోబర్ 17 (డిడి 9 వార్త)**

చర్ల లోని వనవాసీ కళ్యాణ పరిషత్ కొమరం భీం విద్యార్ధి నిలయం కు పలువురు దాతలు వితరణలను అందచేసారు. దుమ్ముగూడెం మండలం డి కొత్తగూడెం గ్రామానికి చెందిన కారం రమేష్ రజని దంపతుల కుమార్తె శ్లేష్ట శ్రేత శ్రీ నాలుగవ జన్మదినం సందర్భంగా విద్యార్ధి నిలయంకు 50 కేజీల బియ్యం, పండ్లు, స్వీట్స్, కూరగాయలను పంపిణీ చేశారు. రాహుల్ విజ్ఞాన్ ఉపాధ్యాయురాలు పసుపులేటి కోమల భానుల కుమారుడు హనీష్ జన్మదినం సందర్భంగా రూ. 2 వేల నగదు, పండ్లను అందచేసారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వనవాసీ నిలయ కమిటీ గౌరవ సలహాదారులు బివిఎస్ఎల్ నరసింహారావు, ప్రాంత సహ మహిళా ప్రముఖ్ పెద్దాడ ఆశాలతలు మాట్లాడారు. విద్యార్థుల చదువులకు సహకరిస్తున్న దాతలకు కృతజ్ఞతలు తెలియచేసారు. విద్యార్థుల భవిష్యత్ కు పునాదులు వేసే కార్యక్రమంలో బాగస్వాములు కావడం సంతోష కరమని పేర్కొన్నారు. విద్యార్థులు సైతం ఇటువంటి ప్రోత్సాహకాలను అందిపుచ్చుకొని ముందుకు సాగాలన్నారు. చదువుపై దృష్టిసారించి ఉన్నత స్దితికి చేరుకోవాలన్నారు. కార్యక్రమంలో నిలయ కమిటీ కోశాదికారి వేములపల్లి ప్రవీణ్ బాబు, సభ్యురాలు పోలిన రమాదేవి, నిలయ ప్రముఖ్ గొంది ప్రసన్న కుమారి, దుమ్ముగూడెం వనవాసీ మండల సహప్రముఖ్ కారం శేఖర్, కారం రమేష్, కారం రజని, పసుపులేటి కోమల, రవ్వ ఇందుమతి, కలం జ్యోతి, వివిద గ్రామాలకు చెందిన ఆచార్యులు పాల్గొన్నారు.






# పాపికొండల అందాలను తిలకించేందుకు మళ్లీ అవకాశం!

- **పాపి కొండల లాంచీ ప్రయాణం పునఃప్రారంభం.**
- **ప్రకృతి రమణీయత మధ్య గోదావరి విహారం మళ్ళీ షురూ.**
- **మూడు నెలల విరామం తర్వాత పునఃప్రారంభం కానున్న లాంచీ యాత్రలు**



**భద్రాచలం, అక్టోబరు 17 (డిడి9 వార్త)**

ప్రకృతి ప్రేమికులకు శుభవార్త! పచ్చని ప్రకృతితో నిండిన పాపికొండల నడుమ గోదావరి లాంచీ విహార యాత్రలు మూడు నెలల విరామం అనంతరం తిరిగి పునఃప్రారంభం కానున్నాయి. భద్రాచలం వైపు నుంచి ఈ యాత్రలు అక్టోబర్ 18 శనివారం నుంచి మొదలుకానున్నాయి.

**భద్రాద్రి లో సందడి షురూ**

గోదావరిలో వరదల కారణంగా గత జూలై 11 నుంచి లాంచీ యాత్రలకు అనుమతులు నిలిపివేయడం జరిగింది. జూలై, ఆగస్టు, సెప్టెంబరు నెలల్లో అధిక వర్షాలు, వరద ప్రవాహం ఎక్కువగా ఉండటంతో ఈసారి దసరా సీజన్‌కు ముందు అనుమతి లభించలేదు. అయితే, ప్రస్తుతం వరదలు తగ్గడంతో పర్యాటక లాంచీలు తిరిగేందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కాకినాడ పోర్టు, ధవళేశ్వరం ప్రాజెక్టు అధికారులు ఎన్‌ఓసీ (నిరభ్యంతర పత్రాలు)లు మంజూరు చేశారు. ఇప్పటికే రాజమండ్రి వైపు నుంచి గత శనివారమే యాత్రలు ప్రారంభం కాగా, ఇప్పుడు చింతూరు ఐటీడీఏ పీవో అనుమతితో భద్రాచలం వైపు నుంచి కూడా నిర్వాహకులు లాంచీలను సిద్ధం చేస్తున్నారు.

**- యాత్రికుల ధరల వివరాలు**

పాపికొండలుపేరంటాలపల్లి విహార యాత్రకు సంబంధించి పెద్దలకు రూ.950, పిల్లలకు రూ.750గా ధరలను నిర్ణయించినట్లు సమాచారం.

**- భద్రాద్రికి చలికాలం సందడి**

ముఖ్యంగా నవంబరు, డిసెంబరు, జనవరి నెలల్లో చలికాలం సీజన్‌లో భద్రాచలంకు పర్యాటకుల తాకిడి అధికంగా ఉంటుంది. పాపికొండలు, పర్ణశాల, మారేడుమిల్లి, కిన్నెరసాని వంటి ప్రాంతాల అందాలను వీక్షించేందుకు దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రకృతి ప్రేమికులతో పాటు విద్యార్థులు, భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తారు. పర్యాటకంపై ఆధారపడిన భద్రాద్రివాసులకు ఈ సీజన్ ఎంతో కీలకం. ప్రస్తుతం ఏపీలోని శ్రీరామగిరి మండలం పోచారం నుంచి 21 బోట్లు తెలంగాణ వైపు నుంచి వచ్చే పర్యాటకులను తీసుకెళ్లేందుకు సిద్ధంగా ఉన్నాయి

# రామలింగేశ్వర ఆలయాత్ర సందర్శించిన ప్రొఫెసర్ అర్జునరావు

**మంగపేట, అక్టోబర్ 17(డిడి9వార్త)**

తెలంగాణ రాష్ట్ర పురావస్తు శాఖ సంచాలకులు ప్రొఫెసర్ కు తాడి అర్జునరావు , అనగా 17 అక్టోబర్ 20 25న ములుగు జిల్లాలోని జాకారం గ్రామంలో ఉన్న రాష్ట్ర రక్షిత కట్టడమైన శ్రీ రామలింగేశ్వర ఆలయాన్ని సందర్శించారు.

ఆలయాల స్థితిగతులను పరిశీలించిన అనంతరం, వాటి అభివృద్ధి కోసం పురావస్తు శాఖ సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. భక్తులకు మరియు పర్యాటకులకు ఆలయాల చరిత్ర తెలియజేసే విధంగా సైన్ బోర్డులు, వివరణాత్మక బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

అదేవిధంగా, ఆలయ గోడలపై ఉన్న వైట్‌వాష్‌ను వెంటనే రసాయనిక శుద్ధి (కెమికల్ క్లీనింగ్) చేసి, శిల్ప సంపదను మరియు చరిత్రను భక్తులు, పర్యాటకులు స్పష్టంగా చూడగలిగేలా చేయాలని ఆదేశించారు. ఈ దేవాలయాన్ని క్షుణ్ణంగా పరిశీలన చేసిన తర్వాత సంచాలకులు ఈ దేవాలయం యొక్క అభివృద్ధికి కావలిచినా ఆర్థిక పరమైన అంచనాలను తయారు చేసి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు పంపుతామని అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంచాలకులతో పాటు ఉపసంచాలకులు డాక్టర్ పి. నాగరాజు, ఎన్. నర్సింగ్ నాయక్, సంచాలకుల పీఏ సాయి కిరణ్ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.





# నకిలీ వేబిల్స్ సూత్రధారుల వేట..






**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, అక్టోబర్ 17, డిడి 9 వార్త**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో నకిలీ వెబిల్స్ తో పట్టుపడ్డ ఇసుక లారీ జిల్లా వ్యాప్తంగా చర్చనీ అంశమైంది. పట్టపగలే నిఘా నేత్రాల కళ్ళుగప్పి లారీల కొద్దీ ఇసుకను హైదరాబాద్ నగరానికి తరలిస్తున్నారంటే ఎంతటికీ బరితెగించారో ఇసుక మాఫియా అర్థమవుతుంది. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎవరైనా ఇసుక దందా చేసిన, ఇసుక క్వారీల్లో అవినీతికి పాల్పడ్డ కఠినంగా వ్యవహరిస్తానని హెచ్చరించినప్పటికీ నకిలీ పత్రాలతో సహజ సంపాదన దోచుకొని పోతుంటే అధికారులు ఏం చేస్తున్నారనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఇదంతా ఎప్పటినుండి జరుగుతోంది దీని వెనకాల ఉన్న అదృశ్య శక్తులు ఎవరనే కోణంలో పోలీసులు విచారణ చేపట్టారు. ఈ నేపథ్యంలో రంగంలో దిగిన పోలీసులు, ఇంటిలిజెన్స్ అధికారులు 9 మందిలో ఆరుగురు వ్యక్తులను గురువారం మీడియా ఎదుట ప్రవేశ పెట్టారు. ఇందులో ముగ్గురు వ్యక్తులు పరారీలో ఉన్నట్లు తెలిపారు. వీరిలో ఒకరు లారీ ఓనర్ కాగా మరొకరు ఇసుక ర్యాంపు సూపర్వైజర్, నకిలీ వేబిల్ తయారు చేసిన వ్యక్తి ఏ క్షణంలోనైనా వారిని పట్టుకుంటామని మణుగూరు ఎస్డిపిఓ రవీందర్ రెడ్డి తెలిపారు.

**హయత్ నగర్ అడ్డాగా నకిలీ పత్రాల ముఠా..**

హయత్‌నగర్ ప్రాంతం ఇసుక మాఫియాల కేంద్రంగా మారిందనే వార్త ఇప్పుడు సంచలనం సృష్టిస్తోంది. నకిలీ పత్రాలను అడ్డుపెట్టుకుని అక్రమంగా ఇసుకను రవాణా చేస్తున్న ముఠా, ఈ ప్రాంతాన్ని ప్రధాన కేంద్రంగా చేసుకుని వందలాది లారీల ఇసుకను అమ్ముకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం, ఇక్కడే కొందరు వ్యక్తులు ఫోటోషాప్ వంటి సాఫ్ట్‌వేర్లను ఉపయోగించి నకిలీ వెబిల్స్ తయారు చేస్తున్నారని తెలుస్తోంది. ఇసుక ర్యాంపుల్లో చెల్లుబాటు అయ్యే పత్రాల్లా కనిపించే ఈ నకిలీ వెబిల్స్ ఆధారంగా లారీలు క్రమం తప్పకుండా ఇసుకను తరలిస్తున్నాయనే వార్తలకు ఈ ఉదాంతం బలం చేకూరుస్తుంది. ఇదంతా కొత్తగా మొదలైన దందా కాదని, గత కొన్ని సంవత్సరాలుగా ఈ ప్రాంతం ఇసుక మాఫియాలకు "సేఫ్ జోన్"గా మారిందన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇసుక దందాలో పాలుపంచుకున్న అసలు సూత్రధారులు ఎవరు..? ఫోటోషాప్ ద్వారా నకిలీ పత్రాలు తయారు చేసే వారెవరు..? హయత్‌నగర్ కేంద్రంగా పనిచేస్తున్న ఈ ముఠా వెనుక ఉన్న రహస్య శక్తులు కోసం పోలీసులు, టీజీఎండిసి అధికారులు సంయుక్త విచారణ ప్రారంభించారు.

**దొరికినవి చిన్న చేపలే.! దొరకాల్సిన తిమింగలాలు ఉన్నాయి.?**

ఇసుక అక్రమ రవాణాలో రాజకీయ అండదండలు కలిగిన ఇసుక మాఫియా సూత్రధారులు ఉన్నట్లు సమాచారం. గత కొన్ని సంవత్సరాలుగా సరిహద్దులు దాటుకుంటూ కోట్ల రూపాయల ప్రజాధనాన్ని కొల్లగొట్టారని తెలుస్తోంది. గతంలో సైతం ఇలాంటి నకిలీ పత్రాలతో ఇసుక లారీలు వరంగల్, ఖమ్మం పట్టణాలలో పట్టుబడిన సందర్భాలు ఉన్నాయి. అయితే ఇంతటి నిఘా వ్యవస్థ ఉన్నప్పటికీ చెక్పోస్టుల కళ్ళుగప్పి తప్పించుకుంటున్నారంటే ఇసుక మాఫియా సామ్రాజ్యం ఎంత విస్తరించుకుందో తెలుస్తోంది. నకిలీ పత్రాలతో దొరికిన ఆరుగురు వ్యక్తులను పక్కకు పెడితే దొరకాల్సిన ఇసుక మాఫియా తిమింగలాలు ఉన్నాయని ప్రజల్లో చర్చ జరుగుతుంది. వీరి వెనుక రాజకీయ నాయకుల హస్తం ఉందనే విమర్శలు వస్తున్నాయి. కోట్లు విలువ చేసే ఇసుకను పట్టణాలలో వేలంపాట వేసి బడా బిల్డర్లకు అమ్ముతున్నారంటే రాజకీయ నాయకుల అండదండలు పుష్కలంగా ఉన్నట్లు సమాచారం. పోలీసులు ఈ కేసును క్షుణ్ణంగా దర్యాప్తు చేస్తే మాఫియా ముసుగులో వున్న వ్యక్తులు బయటపడే అవకాశం ఉంది.

**నకిలీ వేబిల్స్, రహదారుల ధ్వంసం పై టీజీఎండిసి ఎండి ఆరా..**

ఇసుక లారీల వలన కొన్ని గ్రామాల రహదారులు, ముఖ్యంగా భద్రాచలం చర్ల మధ్య రహదారి మార్గం గుంతలతో ఏర్పడి ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్న అంశాలపై బుధవారం భద్రాద్రి కొత్తగూడెం వచ్చిన టీజీఎండిసి ఎండి భవేష్ మిశ్రా ఆరా తీసినట్లు సమాచారం. నకిలీ వేబిల్స్ ఎక్కడ తయారు చేశారు. ఎలా పట్టుపడ్డాయి అనే అంశాలపై ప్రాజెక్టు ఆఫీసర్ ప్రశ్నించినట్లు తెలుస్తోంది. ఇసుక సరఫరా చేసే విషయంలో ఎటువంటి ఆటంకాలు కలగకుండా అక్రమాలు జరగకుండా చూడాలని ఆదేశించినట్లు సమాచారం.



## ఇసుక అక్రమ రవాణా ముఠా అరెస్టు

- ఆరుగురిని అదుపులోకి తీసుకున్న పోలీసులు
- పరారీలో నకిలీ వెబిల్స్ తయారీదారుడు, లారీ ఓనర్, ఇసుక ర్యాంపు సూపర్వైజర్

అశ్వాపురం, అక్టోబర్ 15, డిడి9 వార్త

ఇసుక అక్రమ రవాణా చేసిన వ్యక్తులను అదుపులో తీసుకొని రిమాండ్ చేసినట్లు మణుగూరు సబ్ డివిజన్ డీఎస్పి రవీందర్ రెడ్డి తెలిపారు. గురువారం అశ్వాపురం పోలీస్ స్టేషన్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. గత ఎనిమిదవ తేదీన జగ్గారం క్రాస్ రోడ్ వద్ద వాహనాల తనిఖీల్లో భాగంగా టీఎస్ 30 టిఏ 6498 అనే నంబర్ గల లారీ ఇసుక లోడుతో రాగా దానిని తనిఖీ చేయగా దాని డ్రైవర్ నాతి రాములు వే బిల్లును చూపిస్తారని, దానిపై అనుమానం వచ్చి గట్టిగా అడగగా అది నకిలీ వే బిల్ అని దాన్ని తమ ఓనరు హైదరాబాద్ నకు చెందిన కర్నాటి శివశంకర్ ఇచ్చి పంపినాడని, డ్రైవర్ చెబుతాడన్నారు. అలాగే రామానుజవరం ర్యాంపులో ఒక వ్యక్తి తనకు డిడి లేకుండా ఇసుక లోడ్ చేసినాడని, దీనిపై లారీని సీజ్ చేసి cr. no. 189/2025 U/Sec 318(4),336(2), 340(2).r/w 3 (5) of బి.ఎన్.ఎస్. కేసు నమోదు చేసామన్నారు. రామానుజవరం ఇసుక ర్యాంపు నందు తనిఖీ చేయగా అక్కడ పనిచేసే టీజీఎండిసి కి సంబంధించిన ముగ్గురు ఉద్యోగులు దగ్గు నిఖిల్ దీప్, నాగెళ్లి మధు, బుల్లెద్దు అనిల్ అనువారు డిడి లేకుండా ఇసుకను లారీలో లోడ్ చేసినారని అలాగే ఇసుకను లోడ్ చేసే జెసిబి డ్రైవర్ ఇరగదిండ్ల ఉపేందర్ దానిని లోడ్ చేసినాడని అతనికి లోడ్ చేయమని ర్యాంపులో సూపర్వైజర్ గా పని చేసే సతీష్ రెడ్డి ఫోన్ చేసి లోడ్ చేయమని చెబుతాడని తెలిపారు. అలాగే కర్నాటి శివ శంకర్ గురించి తెలుసుకొని హైదరాబాద్ హయత్ నగర్ లోని అతని ఇంటి వద్దకు వెళ్లగా నేరం ఒప్పుకొని వే బిల్లులు తానే తయారు చేసే వాడిని దానికి ఉపయోగించే ల్యాప్టాప్, ప్రింటర్ అలాగే రామానుజవరం సంబంధించిన స్టాంపును స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. శివశంకర్ తనకు వే బిల్లు తయారు చేయడంలో తన ఊరు సంస్థాన్ నారాయణపురం మండలం యాదాద్రి భువనగిరి జిల్లా పుట్టపాకకు చెందిన కిరణ్ అనే అతను వే బిల్లులు తయారు చేయడం నేర్పించినాడని తెలిపారు. అంతకు ముందు కిరణ్ పై 2023వ సంవత్సరంలో నకిలీ వే బిల్లుల తయారు చేసినందుకు వరంగల్ జిల్లా మట్వాడ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు అయి జైలుకు కూడా వెళ్లినాడని తెలిపారు. తాను కిరణ్ కలిసి పలు రీచ్లకు సంబంధించిన నకిలీ వే బిల్లులు తయారు చేసి పలు మార్లు ఇసుక అక్రమ రవాణా చేసినామని చెప్పినట్లు ఆయన తెలియజేశారు.


**అరెస్టు కాబడిన వ్యక్తుల వివరాలు..**

ఏ1 కర్నాటి శివ శంకర్, ఏ4). నాతి రాములు, ఏ5) ఇరగదిండ్ల ఉపేందర్, ఏ6) దగ్గు నిఖిల్ దీప్, ఏ7) నాగెళ్లి మధు, ఏ8) బొల్లేదు అనిల్ 41 ఇయర్స్ టీజీఎండిసి సెక్యూరిటీ గార్డ్

**పరారీలో ఉన్నవారు..**

ఏ2 ఈ.కిరణ్ (వే బిల్లు తయారు చేసిన వ్యక్తి)

ఏ3 సతీష్ రెడ్డి ( రామానుజవరం ఇసుక ర్యాంపు), ఏ9 సుర్వే శ్రీకాంత్ (లారీ ఓనర్) గా గుర్తించినట్లు ఆయన తెలిపారు. ఎవరైనా నకిలీ వే బిల్లులతో ఇసుక అక్రమ రవాణా చేసినా, చేయాలని ప్రయత్నించిన వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ కేసులో ఇంకా కొంతమంది అరెస్టు కావలసి ఉన్నందున ఈ కేసులో ఎవరికైనా ప్రమేయం ఉంటే వారిని అరెస్టు చేయడం జరుగుతుంది. ఈ కేసుకు సంబంధించిన వివరములు గాని నకిలీ వే బిల్లుల గురించిన వివరములు గాని ఎవరికైనా తెలిసినట్లయితే వెంటనే అశ్వాపురం సీఐ 8712682093, లేదా ఎస్డిపిఓ మణుగూరు సెల్ నెంబర్. 8712682006 సంప్రదించాలని కోరారు.




ఎంతైనా దోచుకోండి..

## మావాటా మాకియ్యండి..

బినామి కాంట్రాక్టర్లకు టిఎస్ఎండిసి భరోసా

- డిప్యూటేషన్ పై వచ్చి డబ్బులు దండుకునే పనిలో
- అదనపు బకెట్లకు అడ్డు చెప్పం..
- దొంగ వేబిల్స్ దోపిడీని పట్టించుకోం..
- మీడియాలో వచ్చిన భయపడకండి..
- మేమేం పట్టించుకోములే
- ఖజానాకు కన్నమేస్తూ కాసులు మింగుతున్న అధికారులు..
- ఇసుక పాపాల వెనక పిఓ..
- ఇసుక దారి దోపిడీ వెనక టీఎస్ఎండిసి అవినీతి ముఠా..
- ప్రతి రీచ్ నుండి రోజువారీ వాటాలంట..

దోపిడీ రాజ్యానికి కేరాఫ్ అడ్రస్ గా మారిపోయింది భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. ఈ జిల్లాలో ఇసుక మాఫియా ఒక సమాంతరమైన పాలన నడిపేస్తుంది. మాఫియా కనుసన్నలోనే జిల్లా యంత్రాంగం పని చేస్తుందా..? అన్నట్లుగానే ఇక్కడ పరిస్థితులు నెలకొన్నాయి భద్రాద్రి జిల్లాలో ఇసుక మాఫియా ఆడిందే ఆటగా పాడిందే పాటగా సాగిపోతుంది. ఇక్కడ జరుగుతున్న ఇసుక అక్రమాలను పరిశీలిస్తే బినామీల వ్యవహారాలు అనేకం వెలుగులోకి వస్తాయి అడ్డగోలుగా సాగుతున్న ఇసుక అక్రమాలు చూస్తే జిల్లా లో పాలనాపరమైన వైఫల్యం ప్రస్ఫుటమవుతుంది. జిల్లా స్థాయికి చెందిన ముఖ్యమైన అధికారులు సైతం ఇసుక మాఫియా పట్ల సానుకూల దృక్పథంతోనే వ్యవహరిస్తూ పోతుండడంతో అక్రమార్కులు పెట్రేగిపోతున్నారు . నిబంధనలతో పని లేకుండానే ఇసుక తవ్వకాలు తరలింపు యదేచ్ఛగా సాగిపోతున్న అడిగేవాడే లేకుండా పోయాడు. టిఎస్ఎండిసి లోని ఓ అవినీతి ముఠా ఇసుక బినామీలకు తొత్తులుగా మారడంతో ఇక్కడ ఇసుక అక్రమాలకు అడ్డు అదుపు లేకుండా పోతుంది.

2లో

- డిడి 9 వార్త, భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో

# జూబ్లీహిల్స్ లో మువ్వా మార్క్

- కాంగ్రెస్ విజయం కోసం విజయ్ బాబు ప్రచారం
- బోరుబండ ఎలక్షన్ ఇన్చార్జిగా బాధ్యతలు
- నవీన్ యాదవ్ గెలుపుకై కృషి




**డిడి 9 వార్త హైదరాబాద్**

ప్రతిష్టాత్మమైన జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు కోసం అధికార పార్టీ అహర్నిశలు శ్రమిస్తోంది. రెండేళ్ల తమ పాలన పట్ల ప్రజలు ఏ రకమైన అభిప్రాయంతో ఉన్నారో అని తెలుసుకునేందుకు ఈ ఉపాయాన్ని ప్రతిష్టాత్మంగా తీసుకున్న కాంగ్రెస్ ఆ దిశగా అడుగులు వేస్తుంది. అందులో భాగంగానే జూబ్లీహిల్స్ నియోజకవర్గం పరిధిలోని బోరుబండ ఏరియాలో ఎలక్షన్ ఇన్చార్జిగా టి జి ఐ డి సి చైర్మన్ మువ్వా విజయ్ బాబును నియమించారు. ఈ మేరకు మువ్వా జూబ్లీ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం కోసం శ్రమిస్తున్నారు కాంగ్రెస్ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా మువ్వా విజయబాబు విస్తృతంగా పర్యటనలు చేస్తున్నారు. నవీన్ యాదవ్ గెలుపు కోసం ఎన్నికల వ్యూహరచనల్లో ఆయన మునిగిపోయారు ఈ మేరకు బూత్ కమిటీ సభ్యులకు కాంగ్రెస్ కార్యకర్తలకు జూబ్లీపై ఎన్నికల్లో అధికార పార్టీ చేస్తున్న అభివృద్ధిని ప్రజలకు తీసుకెళ్లాలని ఆయన చెబుతున్నారు. ఈ ఎన్నికల్లో ఖచ్చితంగా కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరబోతుందని జోస్యం చెబుతున్న ఆయన కాంగ్రెస్ విజయం కోసం కార్యకర్తలను సమన్వయం చేస్తూ ప్రచారంతో విస్తృతంగా పాల్గొంటున్నారు



